VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
రంగారెడ్డి, నల్గొండ : గురువారం 20.08.2026
సంపుటి : 09 సంచిక : 72 , పేజీలు : 12 , వెలరూ . 5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH
www.velthuru.com



## తెలంగాణలో వేల కోట్ల భూ కుంభకోణం

- మంత్రి పొంగులేటికి బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సవాల్

2

# బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలి

### ప్రతి రైతుకూ సకాలంలో రుణం అందాలి




- రుణంతో పాటు రైతు ఆదాయమూ పెరగాలి
- క్యూర్, ప్యూర్, రేర్ అనుగుణంగా బ్యాంకింగ్ వ్యూహాలు
- ఎస్ఎల్బీసీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిగతా 12లో

## వైఎస్ఆర్ స్టేట్ మ్యూజియానికి పూర్వ వైభవం



- క్రీ.పూ. 2500 ఏళ్ల నాటి ఈజిప్షియన్ మమ్మీ సంరక్షణకు చర్యలు
- మ్యూజియం పునరుద్ధరణకు త్వరలో నిధులు

12

## యూసీఎఫ్ ప్రతిపాదనలు భేష్...



- కరీంనగర్ లో రూ.630 కోట్లతో మోడల్ రోడ్లు
- 50 కి.మీలకుపైగా రోడ్లు...3 ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, 1 స్కై వాక్, జంక్షన్ల అభివృద్ధి

2

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



- కందువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్

2

## 22/ఎ సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం



- ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి
- ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి
- అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం

2

## ఓటు హక్కును కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు

- ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ఫేజ్-2) సమీక్ష సమావేశం

**నిజామాబాద్ వెలుతురు ఆగస్టు 19:**



2

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ఫేజ్-2)పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సిడబ్ల్యూసి సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 19:**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ప్రారంభమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశానికి పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతో పాటు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సమావేశంలో పాల్గొన్న సీడబ్ల్యూసీ సభ్యులు కేసీ వేణుగోపాల్, పి.చిదంబరం, వీరప్ప మొయిలీ, అంబికా సోనీ, జైరామ్ రమేశ్, సచిన్ పైలట్, దామోదర రాజనర్సింహ, దిగ్విజయ సింగ్, ఎన్.రఘువీర రెడ్డి, పల్లంరాజు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు.

## పేదల సొంతింటి కలకు సర్కారు భరోసా

- హుజూర్‌నగర్‌లో ఉత్తమ్ కలల గృహ సముదాయం
- రాష్ట్రవ్యాప్తంగా గృహ నిర్మాణానికి మరింత వేగం



12

- గత ప్రభుత్వం విఫలమైన చోట పేదల ఆశలు నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- రామస్వామిగుట్టలో 2,160 ఇళ్ల భారీ కాలనీ
- సెప్టెంబర్ తొలి వారంలో ప్రారంభోత్సవానికి సన్నాహాలు

## ఉద్యోగులారా... మీరు చేసే యుద్ధంలో మేమే ముందుంటాం



4

- మీ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాడదాం రండి
- మీపై పోలీసులు లాఠీచార్జ్ చేస్తే... ఆ దెబ్బలు మేం భరిస్తాం
- ప్రభుత్వం దిగొచ్చేదాకా ఉద్యోగులకు అండగా మేముంటాం
- చివరిదాకా పోరాడే వారితోనే జేఏసీని ఏర్పాటు చేసుకోండి
- కాంప్రమైజ్ అయ్యే నాయకులను జేఏసీలో ఉండొద్దు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ మోసపూరిత పార్టీలే

## తెలంగాణలో 22ఏ జాబితా.. ఫీనిక్స్ ఆస్తుల వివాదం తీవ్రం

- బీజేఎల్పీ సంచలన ఆరోపణలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**

22ఏ జాబితా స్కామ్‌పై సీబీఐ విచారణ జరపాలి: కోటి ఎకరాల భూములు నిషేధిత జాబితాలో చేరడంపై ప్రభుత్వ మంత్రుల భిన్న ప్రకటనలపై సమగ్ర దర్యాప్తు అవసరం.శ్వేతపత్రం డిమాండ్: బీఆర్ఎస్, కాంగ్రెస్ హయాంలోని నిషేధిత భూముల వివరాలపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. ఫీనిక్స్ ఆస్తుల బదలాయింపు వివాదం: రూ. 15 వేల కోట్ల విలువైన ఆస్తుల బదలాయింపుపై మంత్రి పొంగులేటి బహిరంగ చర్చకు రావాలని సవాల్. జేవీ లూట్ (JV Loot) ఆరోపణలు: కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య కుదిరిన క్విడ్ ప్రో కో ఒప్పందంలో భాగంగానే విచారించకుండా




2

మౌనం వహిస్తున్నారని ఆరోపణ.

**1. 22ఏ జాబితా వెనుక కుట్ర.. సీబీఐ విచారణ చేపట్టాలి**

22ఏ జాబితాలో లక్ష ఎకరాలు చేరడమనేది పొరపాటు అని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొనగా, దాని వెనుక కుట్ర దాగి ఉందని మరో సీనియర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించడం గమనార్హం.

## రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ: ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు
- గత పదేళ్లలో రూ.900 కోట్ల రహదారి పనులు.. ప్రస్తుతం రూ.1,700 కోట్ల పనులు మంజూరు
- ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి
- ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ పూర్తి చేసేలా చర్యలు
- సుల్తానాబాద్ బైపాస్ మంజూరుకు కృషి చేస్తాం



12

- హెచ్ఏఎం విధానంలో 40 శాతం ప్రభుత్వం, 60 శాతం కాంట్రాక్టర్ భాగస్వామ్యం
- సుల్తానాబాద్ మండలంలో రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి

# తెలంగాణలో 22ఏ జాబితా..

(మొదటి పేజీ తరువాయి)

కోటి ఎకరాలు ఈ జాబితాలో చేరడం అధికారుల తప్పిదమా, కుట్రనా, లేక రూ.వేల కోట్ల కుంభకోణమా అనేది తేలాలంటే సమగ్ర విచారణ జరగాలి. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి మౌనం వీడి, కుట్రదారులను తేల్చేందుకు 22ఏ స్కామ్‌ను సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

**2. శ్వేతపత్రం డిమాండ్‌పై మంత్రి పొంగులేటి స్పందించకపోవడం బాధ్యతారాహిత్యం**

రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాల భూములు నిషేధిత జాబితాలో చేరినట్టు ఆరోపణలున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో నిషేధిత జాబితాలో ఉన్న భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని BJLP ఆరు రోజుల క్రితం డిమాండ్ చేసినా రెవెన్యూ మంత్రి స్పందించకపోవడం బాధ్యతారాహిత్యం. ప్రశ్నలను ఎదుర్కొనలేక, శ్వేతపత్రం డిమాండ్‌ను రెచ్చగొట్టే చర్యగా అభివర్ణించడం సరికాదు.

**3. తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి**

22ఏ జాబితాపై శ్వేతపత్రం డిమాండ్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించడాన్ని స్వాగతిస్తున్నప్పటికీ, సీఎం విదేశీ పర్యటన ముగిసే వరకు ఆగకుండా తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, లేదంటే రైతులు, రియల్ ఎస్టేట్ వర్గాల్లో ఆందోళన పెరుగుతుందని స్పష్టం చేశారు.

**4. ఫీనిక్స్ కంపెనీ ఆస్తుల బదలాయింపుపై బహిరంగ చర్చకు సవాల్**

మంత్రి పొంగులేటి కుటుంబ కంపెనీకి, ఫీనిక్స్ కంపెనీ నుంచి రూ. 15 వేల కోట్ల విలువైన ప్రాపర్టీస్ బదిలీ జరిగిందనే ఉదంతంపై మంత్రి బజరంగ చర్చకు రావాలి. ఆధారాలు లేవంటున్న మంత్రి, రేపు మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీ మీడియా పాయింట్‌కు వస్తే అన్ని ఆధారాలు ఇస్తామని సవాల్ విసిరారు.

**5. రేవంత్ రెడ్డి వైఖరిపై తీవ్ర విమర్శలు**

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫీనిక్స్ రియల్ ఎస్టేట్ గ్రూప్‌పై ఈడీ, ఐటీ విచారణ జరపాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి, సీఎం అయిన తర్వాత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? కేటీఆర్ బినామీగా ఉన్న ఫీనిక్స్ సంస్థ ఇప్పుడు తన ఆస్తులను మంత్రి పొంగులేటి కుటుంబ కంపెనీకి బదలాయించడమే దీనికి కారణమా అని ప్రశ్నించారు.

**6. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు లేకపోవడానికి క్విడ్ ప్రో కో కారణం**

కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఈ-కార్ రేసింగ్ వంటి భారీ అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు దాటినా ఒక్కరిపై కూడా కఠిన చర్యలు తీసుకోకపోవడం, కేసీఆర్‌ను దోషిగా తేల్చకపోవడం చూస్తుంటే రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్, సెటిల్‌మెంట్ రాజకీయాలు చేస్తున్నారనే విమర్శలకు బలంచేకూరుస్తోంది.

**7. కాంగ్రెస్ - బీఆర్ఎస్ "జేవీ లూట్" (JV Loot)**

ఫీనిక్స్ కంపెనీకి చెందిన రూ. వేల కోట్ల ఆస్తులు మంత్రి పొంగులేటి కుటుంబ కంపెనీకి బదలాయింపు జరగడమే బీఆర్ఎస్ స్కామ్‌లపై విచారణ జరపకపోవడానికి ప్రధాన కారణం. ఈ "Joint Venture Looty" కి సూత్రధారి, పాత్రధారి సీఎం రేవంత్ రెడ్డేనని, ఈ దోపిడీలో భాగస్వామ్యం లేకపోతే తక్షణమే లోకాయుక్త చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# యూసీఎఫ్ ప్రతిపాదనలు భేష్...


**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 19:**

కేంద్రం మంజూరు చేసిన రూ.840 కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) నిధులతో కరీంనగర్ రూపు రేఖలు మార్చి అభివృద్ధిలో నగరాన్ని రాష్ట్రంలోనే రోల్ మెడల్ గా నిలపాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు. అందులో భాగంగా ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎస్ఈ సంపత్ రావు, డీఈ దేవేందర్ రెడ్డి తదితరులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమావేశమయ్యారు. యూసీఎఫ్ పనులకు సంబంధించి రూపొందించిన ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయా ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందుంచారు. రూ.630 కోట్లతో కరీంనగర్ లో 40 పీట్లు అంతకంటే ఎక్కువ మోడల్ రోడ్లను 50 కి.మీల మేరకు నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. దీంతోపాటు జిల్లా కోర్టు, సివిల్ ఆసుపత్రి, గీతాభవన్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను, కరీంనగర్ బస్ స్టేషన్ వద్ద స్కై వాక్ (హైదరాబాద్ ఉప్పల్ తరహాలో) ను నిర్మించేందుకు డిజైన్లు రూపొందించినట్లు తెలిపారు. అట్లాగే నగరంలోని ట్రాఫిక్ జంక్షన్లను గుర్తించి వాటిని కూడా సుందరంగా అభివృద్ధి చేస్తామన్నారు. దీంతోపాటు 130 ఎలక్ట్రిక్ వాహనాలను కూడా కొనుగోలు చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.నగరంలో చిన్నపాటి వర్షానికే అక్కడక్కడా రోడ్లపై నీరు చేరి ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నందున ఆ సమస్య పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలను అడిగి తెలుసుకున్నారు. నగరంలో వర్షపు నీటిని తరలించేందుకు మొత్తం 80 కిలోమీటర్ల పొడవునా డ్రైనేజీ కాలువలను (storm water drains) నిర్మించి అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందుంచారు. కరీంనగర్ లో ప్రధాన సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ అంశం శాశ్వత పరిష్కారం కోసం రూపొందించిన ప్రతిపాదనల వివరాలను సైతం కేంద్ర మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూసీఎఫ్ నిధుల్లో భాగంగా రూ.80 కోట్లతో డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారానికి సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. "నగరంలో ఉత్పత్తయ్యే చెత్తను సేకరించి ప్రాసెసింగ్ కేంద్రంలో వేరు చేసి, రీసైకిల్ చేసి శాస్త్రీయంగా పారవేయడం కోసం "ఘన వ్యర్థాల సమగ్ర నిర్వహణ ప్రాజెక్టు – బదిలీ కేంద్రం, ప్రాసెసింగ్ యూనిట్" ను ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపినట్లు తెలిపారు. ఆయా ప్రతిపాదనలపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్, రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీదేవి, ఈఎన్ సీ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. యూసీఎఫ్ ప్రతిపాదనలను యుద్ద ప్రాతిపదికన ఆమోదించి టెక్నికల్ శాంక్షన్స్ మంజూరు చేయాలని కోరారు.

ప్రతిపాదనలు అమోదం పొందిన వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి యూసీఎఫ్ నిధులతో ఆయా అభివృద్ధి పనులను చేపట్టాలని కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ రూపురేఖలు మారిపోతాయని: బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. అభివృద్ధిలో కరీంనగర్ ను తెలుగు రాష్ట్రాల్లోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను కోరారు. అంతకుముందు కోతిరాంపూర్ లోని 39వ డివిజన్ పోచమ్మవాడలో రోడ్లు, డ్రైనేజ్, వాటర్ పైప్ లైన్ అభివృద్ధి పనులకు మేయర్, డిప్యూటీ మేయర్ తో కలిసి శంకుస్థాపన చేశారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**చిగురుమామిడి వెలుతురు ఆగస్టు 19:**



హుస్నాబాద్ నియోజకవర్గం చిగురు మామిడి మండల కేంద్ర సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ , యువ నాయకులు సాయి చరణ్ లు మంత్రి పొన్నం ప్రభాకర్ గారి సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిక .కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్..

**సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్**

చిగురు మామిడి మండల కేంద్ర సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.చిగురు మామిడి గ్రామ అభివృద్ధి కోరకు మంత్రి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది..చిగురు మామిడి మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి గారు హామీ ఇచ్చారు..రాబోయే రోజుల్లో మంత్రి గారి సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చిగురు మామిడి సర్పంచ్ భవాని గారు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా స్వాగతం..హుస్నాబాద్ నియోజకవర్గన్నీ చిగురు మామిడి మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..గ్రామాల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరారు..చిగురు మామిడి మండల కేంద్రానికి మోడల్ స్కూల్ ఇవ్వడం జరిగింది..కరీంనగర్ – హుస్నాబాద్ ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయి..మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి..

# తెలంగాణలో వేల కోట్ల భూ కుంభకోణం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**

తెలంగాణలో జరుగుతున్న భారీ అవినీతికి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పిన క్షమాపణే అసలు నిదర్శనమని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లక్షల కోట్ల రూపాయల విలువైన భూములను నిషేధిత జాబితాలో (22A) చేర్చి బేరసారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై అసెంబ్లీ సాక్షిగా బహిరంగ చర్చకు రావాలని పొంగులేటికి సవాల్ విసిరారు.

**పొంగులేటికి బహిరంగ చర్చ సవాల్**

పొంగులేటికి, ఫీనిక్స్ కంపెనీకి మధ్య జరిగిన రూ.15 వేల కోట్ల భూ లావాదేవీలు, ఆయనకు సంబంధించిన 103 షెల్ కంపెనీల వివరాలతో అవినీతిని బయటపెడుతున్నట్లు ఏలేటి తెలిపారు. దమ్ము, ధైర్యం ఉంటే అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆధారాలతో చర్చకు రావాలని, తాను మధ్యాహ్నం 12 గంటలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.చర్చకు రాకపోతే సంబంధిత ఆధారాలన్నింటినీ ఈడీ (ED), సీబీఐ (CBI) తదితర దర్యాప్తు సంస్థలకు సమర్పిస్తామని హెచ్చరించారు.

శేరిలింగంపల్లి మండలం నానక్‌రామ్‌గూడలోని సర్వే నంబర్లు 118/P, 120/P, 121/P, 122/Pలలోని మొత్తం 14.79 ఎకరాల డీనోటిఫైడ్ భూమిలో 7.19 ఎకరాల్లో రెసిడెన్షియల్ బిల్డింగ్ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులపై అనుమానాలు వ్యక్తం చేశారు.గండిపేట పరిధిలోని నార్సింగి, పుప్పాలగూడ సర్వే నంబర్లను పేర్కొంటూ షెడ్యూల్ ఆఫ్ ప్రాపర్టీలో కేవలం రెండు నంబర్లనే చూపించి భూమిని ఎలా మాయం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫీనిక్స్ టెక్ జోన్, రాఘవ హైట్స్ ప్రాజెక్టులకు సంబంధించిన లింక్ డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీలలో జరిగిన వేల కోట్ల విలువైన భూ బదలాయింపులపై పత్రాలు తన వద్ద ఉన్నాయని వెల్లడించారు.ప్రాజెక్టు అంచనాల పెంపు & 'కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంటరెస్ట్' పాలమూరు–రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.1,400 కోట్ల పనుల అంచనాలను ఏకంగా రూ.4,300 కోట్లకు సవరించడం వెనుక ఆంతర్యమేంటని ప్రశ్నించారు. మంత్రి పదవిలో ఉంటూ సొంత కుటుంబానికి చెందిన కాంట్రాక్టు కంపెనీలు ప్రభుత్వ ప్రాజెక్టులు పొందడం 'కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంటరెస్ట్' కిందకు రాదా అని నిలదీశారు.రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ ఈ మొత్తం భూ బదలాయింపులు, వేల కోట్ల కాంట్రాక్టులు, అంచనాల పెంపు వెనుక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కూడా వాటా ఉందేమోనన్న అనుమానం కలుగుతోందని ఏలేటి పేర్కొన్నారు. ఈ అంశాలపై రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాస్తామని, ఆయన స్పందించకపోతే ఈ కుంభకోణంలో ఆయనకూ భాగస్వామ్యం ఉందని భావించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. సీఎం విదేశీ పర్యటనలు చేస్తుంటే, ఇక్కడ కాంగ్రెస్ మంత్రులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు.

# ఓటు హక్కును పాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం...

(మొదటి పేజీ తరువాయి)



ఈ సమావేశంలో ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్ మోహన్, ఎంపీ సురేష్ షెట్కర్, మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మల్లికార్జున్, కార్పొరేషన్ చైర్మన్లు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఆకుల లలిత, యూత్ కాంగ్రెస్ నాయకులు విపుల్‌బాజ్ గౌడ్, సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసే దిశగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ఒత్తిడి తెచ్చే జేబు సంస్థలుగా మార్చుకుందని ఆరోపించారు. ఈడీ నిర్వహించిన దాడుల్లో 90 శాతానికి పైగా ప్రతిపక్ష పార్టీల నేతలపైనే జరిగాయని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఓటు హక్కును రక్షించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు గత రెండున్నర నెలలుగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేస్తున్నారని తెలిపారు. బీఎల్ఏల లిస్ట్ 35 వేల సమర్పిస్తే ఎన్నికల సంఘం కేవలం 13 వేల మాత్రమే నమోదు చూపించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.ప్రతి ఓటరు తమ ఓటు నమోదును తప్పనిసరిగా పరిశీలించుకుని, అవసరమైతే సవరణలు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ జిల్లాలో సుమారు 20 శాతం ఓట్లు తొలగించబడగా, మరో 40 శాతం ఓట్లకు నోటీసులు జారీ చేయడం ఆందోళనకర పరిణామమని పేర్కొన్నారు.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 18 ఏళ్ల యువతకు ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాది అని, ప్రతి ఓటు విలువైనదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని సమావేశంలో నాయకులు అభిప్రాయపడ్డారు.

# 22/ఏ సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం

- **మాభూమి మాకు దక్కింది ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు -22 ఏ దరఖాస్తు దారులు**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:-**

22/ఎ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.22/ఎ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి 22/ఎ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్లు సబ్ రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు.అనంతరం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ.22/ఎ జాబితాలో భూమి ఉందనే కారణంతో మాత్రమే రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడం లేదా తిరస్కరించడం చేయవద్దని ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత భూమి 22/ఎ నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చింది? అందుకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రస్తుతం భూమి వాస్తవ పరిస్థితి ఏమిటి? హక్కుదారుడి వద్ద ఉన్న పత్రాలు ఏమిటి? గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలు ఏమిటి? వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి రిజిస్ట్రేషన్ ఎందుకు సాధ్యం కాదో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.22/ఎభూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను కూడా పరిరక్షిస్తూ, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

**"నా భూమి నాకు దక్కిం ది.. -ప్రభుత్వానికి కృతజ్ఞతలు"**

22/ఎ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్న ప్రభుత్వ చర్యలకు ప్రత్యక్షంగా లబ్ది పొందిన పోచారం గ్రామానికి చెందిన రాకేష్ తన అనుభవాన్ని వెల్లడించారు."నేను 2022లో పోచారం గ్రామంలో వంద గజాల స్థలం కొనుగోలు చేశాను. ఇటీవల ఆ స్థలాన్ని విక్రయించేందుకు నార్లపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాను. మొదట డాక్యుమెంట్ రైటర్‌ను సంప్రదించగా, మీ భూమి22/ఎ లో ఉందని చెప్పారు. దీంతో కొంత ఆందోళనకు గురయ్యాను. అయితే మూడు, నాలుగు రోజుల క్రితం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఫోన్ చేసి మీ భూమికి ఎలాంటి సమస్య లేదని తెలిపారు. ఈ రోజు నేను ఆ స్థలాన్ని కొనుగోలుదారుడికి ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ చేశాను. నా భూమి నాకు దక్కేలా సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి కృతజ్ఞతలు" అని తెలిపారు.

**"క్లియరెన్స్ వచ్చిన వెంటనే రిజిస్ట్రేషన్లు ప్రారంభించాం"**

నారపల్లి సబ్ రిజిస్ట్రార్ సునీల్ మాట్లాడుతూ.. పోచారం గ్రామంలోని సర్వే నంబర్ 50ను ఏపీ హౌసింగ్ బోర్డు భూమిగా పేర్కొంటూ గత ఏడాది డిసెంబర్‌లో22/ఎ జాబితాలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని తెలిపారు. ఇటీవల కలెక్టర్ నుంచి క్లియరెన్స్ వచ్చింది. వెంటనే గతంలో రిజిస్ట్రేషన్ కోసం మమ్మల్ని సంప్రదించిన వారికి ఫోన్ చేసి సమాచారం అందిస్తున్నాం. వారు కార్యాలయానికి వచ్చిన వెంటనే నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తున్నాం" అని సబ్ రిజిస్ట్రార్ సునీల్ తెలిపారు.

**మా సొసైటీలోని 300 ప్లాట్లకు పూర్తి విముక్తి కలిగింది-చక్రపాణి (కొనుగోలుదారు)**

కూకట్‌పల్లి అడ్డగుట్ట సొసైటీలోని నెంబర్ 80సిలోగల 250 గజాల స్థలాన్ని నెలరోజుల క్రితం కొనుగోలు చేశాను. అయితే రిజిస్ట్రేషన్ కోసం కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్తే ఆభూమి 22ఎ నిషేధిత జాబితాలో ఉందని రిజిస్ట్రేషన్ చేయలేదు. తాజాగా ప్రభుత్వ చర్యల కారణంగా నిన్ననే నాకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. ఈ రోజు వెళ్లగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. అంతేగాక మా సొసైటీలోని 300 ప్లాట్లను నిషేధిత జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు చెప్పారు. మాకు చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు– అని చక్రపాణి అనే కొనుగోలుదారు తెలిపారు.

**ప్రభుత్వ సకాల చర్యల వల్ల రిజిస్ట్రేషన్ పూర్తయింది-రాజేంద్రప్రసాద్**

బాలా నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని మూసాపేట్‌లో గల రెయిన్‌బో విస్టాలో ఉన్నప్లాట్ నెంబర్ 804 ను విక్రయించేందుకు కొద్దికాలం క్రితం యజమాని వెంకట విజయ్‌కుమార్ ప్రయత్నించారు. అయితే 22ఎ నిషేధిత జాబితాలో ఉన్నందున రిజిస్ట్రేషన్ జరగలేదు. వెంకట విజయ్‌కుమార్ ఆస్ట్రేలియా వెళ్లిపోతూ తన మామ రాజేంద్రప్రసాద్‌కు పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చారు. ఈనెల 12న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి సమాచారం రావడంతో ఈరోజు రాజేంద్రప్రసాద్ వెళ్లి రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ ఏమన్నారంటే...మా అల్లుడు సేల్ చేద్దామనుకున్న ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం వస్తే... 22ఎ కింద గవర్నమెంట్ నిషేధం విధించిందని చెప్పినందున ఆ రోజు రిజిస్ట్రేషన్ అవ్వలేదు. ఆ తర్వాత నా అల్లుడు నా పేరు మీద స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చారు. అది ఇంకా చాలా కాలమే పడుతుందేమో అనుకున్నాం గానీ... అదృష్టవశాత్తూ



ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకున్నందున వెంటనే ఒక వారం రోజుల్లోనే ఇది క్లియర్ అయ్యి... అనుకూలంగా తేలింది. ఈ రోజు రిజిస్ట్రేషన్ కోసం వచ్చాం, రిజిస్ట్రేషన్ కూడా మాకు సంతృప్తి కరంగా పూర్తిగా అవుతుంది. ప్రభుత్వానికి చాలా కృతజ్ఞతలు. –

**ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ పూర్తి - శ్రీనివాస్**

బాలా నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని మూసాపేట్‌లో గల వైష్ణవి ఎస్టేట్ ప్రతినిధి శ్రీనివాస్ మూసాపేట సర్వే నెంబర్ 108లోగల భూమిని విక్రయించేందుకు రాగా 22ఎ నిషేధిత జాబితాలో ఉందని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తిరస్కరించారు. తాజాగా ప్రభుత్వ చర్యలు కారణంగా ఈరోజు శ్రీనివాస్ తన భూమికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..

మాకు 2005 లో సీలింగ్ పర్మిషన్ వచ్చింది. మేము రిజిస్ట్రేషన్ కి అప్పటినుంచి ప్రయత్నం చేస్తున్నాము. . తాజాగా రెండు వారాల క్రితం మూసాపేట్ బాలానగర్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ కి వెళ్తే 22ఎ లో పెట్టామని చెప్పారు. మేము కలెక్టర్ గారిని అప్రోచ్ అయ్యాము. ఆ తర్వాత ఈ రోజు మళ్ళీ అది క్లియర్ చేశారు. దాంతో ఈ రోజు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ కంప్లీట్ చేశాము. ప్లాట్ కూడా రిజిస్ట్రేషన్ అయింది. థాంక్యూ వెరీ మచ్.

**పలు సర్వే నెంబర్లలో నిషేధం తొలగింపు - ఎస్.ఆర్.వో**

బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో గల సర్వే నెంబర్లు 101/1, 101/2, 102, 108, 109, 112, 81 లో ఉన్న సుమారు 3000 చదరపు మీటర్ల స్థలంపై ఉన్న 22ఎ నిషేధం తొలగిపోయింది. ఈ సర్వే నెంబర్లలో ఉన్న భూమికి సంబంధించి రిజిస్ట్రేషన్లు జరుపుకోవచ్చునని బాలా నగర్ సబ్ రిజిస్ట్రార్ స్పష్టం చేశారు.

**అధికారుల ఆదేశాలతో వెంటనే రిజిస్ట్రేషన్**

మేము ఏజీ కాలనీ, గుండ్ల పోచంపల్లిలోని .గౌరీశంకర్ వద్ద మేము ఒక ప్లాట్ తీసుకోవడం జరిగింది.

మేము జూలై ఆరు నాడు ఇక్కడ రిజిస్ట్రేషన్ కి రాగా 22ఎ నిషేధిత జాబితా పేరిట రిజిస్ట్రేషన్ ఆగిపోయింది.

అప్పటినుంచి మేము కలెక్టర్ ఆఫీస్ కి, అక్కడ ఇక్కడ తిరుగుతుంటే... ఈరోజు డిప్యూటీ కలెక్టర్ గారు వచ్చి, క్లియర్ చేయమని సబ్–రిజిస్ట్రార్ గారికి చెప్పారు. ఆ వెంటనే సబ్ రిజిస్ట్రార్ మేడమ్ గారు మాకు ఫోన్ చేసి, రిజిస్ట్రేషన్ పూర్తి చేసి మాకు ఈ డాక్యుమెంట్స్ ఇవ్వడం జరిగింది అని ఒక దరఖాస్తుదారు తెలిపారు.

# కాకినాడలో "లవ్ జిహాద్" కేసు దిగ్భ్రాంతి కలిగించింది

**కాకినాడ వెలుతురు ఆగస్టు 19:**

పిఠాపురం పంచాయతీరాజ్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్ పనిచేస్తున్న తిల్లపూడి నూకరాజు గారి కుటుంబం కాకినాడలో రైఫిల్ శిక్షకుడిగా ఉన్న షేక్ సాదిక్ ఖాన్ వేధింపులకు మతం మారమనే ఒత్తిడిలకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవటం ఎంతో బాధాకరమని ఇది కాకినాడ నగర వాసులని కలచివేస్తోందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడలో నివాస ఉంటున్న నూకరాజు గారు ఆయన భార్య ఆయన కూతురు మరియు మనవడు మొత్తం నలుగురు ఆదివారం రాత్రి రాజమండ్రి గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. పదేళ్ల బాలుడైన కార్తికేయ రెడ్డికి ఈత వచ్చిన కారణంగా క్షేమంగా బయటపడినప్పటికీ తన కుటుంబ సభ్యులందరికీ కోల్పోయి అనాధ అవటం ఎంతో బాధాకరం అన్నారు. కార్తికేయ తల్లి సౌజన్య గారు రాసిన సూసైడ్ నోట్ లో అనేక దిగ్భ్రాంతి కలిగించే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆ సూసైడ్ నోట్ ప్రకారం వారి కుటుంబాన్ని కాకినాడలో రైఫిల్ శిక్షకుడిగా ఉన్న సాజిద్ ఖాన్ గత కొంతకాలంగా వారి కుటుంబాన్ని వేధిస్తూ తన భర్త మరణానికి కూడా కారకుడని, మతం మారమని బలవంతం చేస్తూ తమ ఆస్తులని బ్యాంకు ఖాతాలని తన గుప్పిట్లో పెట్టుకుని అనుక్షణం వేధిస్తున్నాడని అతని బాధలు వేధింపులు తట్టుకోలేకే యావత్ కుటుంబం బల్వన్ మరణానికి పాల్పడుతున్నామని రాసినట్లు సమాచారం. మహారాష్ట్ర కేరళ ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో వింటున్న లవ్ జిహాద్ కేసులు ఈరోజు కాకినాడలో కూడా పొడ చూపటం ప్రమాదకరం. వెంటనే పోలీసులు నిందితున్ని పట్టుకొని విచారించి నిజానిజాలు నెగ్గ తేల్చి ప్రజల ముందు ఉంచాలని విచారణ పకడ్బందీగా చేసి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని రవికిరణ్ డిమాండ్ చేశారు. ఇటువంటి విపరీత పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు భయాందోళనకు గురికాకుండా పోలీసులకి సన్నిహితులకి చెప్పి సమస్యని పరిష్కరించుకోవాలని దయచేసి ఇటువంటి బలవన్ మరణాలకి పాల్పడవద్దని రవికిరణ్ విజ్ఞప్తి చేశారు.



పెద్దిరెడ్డి రవికిరణ్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఆంధ్ర ప్రదేశ్

# స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిర్ణయాలు

- **నియోజకవర్గం దాటి బెల్ట్ షాపుల నిర్మూలన దిశగా కదులుతున్న పల్లెలు**

**మునుగోడు వెలుతురు ఆగస్టు 19:**



మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటూ నియోజవకవర్గంలో అమలుపరుస్తున్న తీరును స్ఫూర్తిని ఇతర నియోజవకర్గ పల్లెలు కూడా అమలులోకి తీసుకొస్తున్నాయి..ఇప్పటికే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా బెల్ట్ షాపుల నిర్మూలన కార్యక్రమం చాలా కఠినంగా అమలవుతోంది..బెల్ట్ షాపులు లేకపోవడంతో మునుగోడు నియోజకవర్గ గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంది క్రైమ్ రేట్ తగ్గిందని నివేదికలు చెబుతున్నాయి..రాజ్ గోపాల్ రెడ్డి గారి స్ఫూర్తితో ఇప్పటికే నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మండలం తాళ్ల వెల్లెంల, ఏపూర్, పెద్దకాపర్తి, పేరేపల్లి గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలనకు పంచాయతీలు తీర్మానాలు చేసి అమలుపరుస్తుండగా..నల్గొండ నియోజకవర్గంలోని కనగల్ మండల కేంద్ర గ్రామపంచాయతీ కూడా బెల్ట్ షాపుల నిర్మూలకు తీర్మానం చేసింది..కనగల్ మండల కేంద్రంలో బెల్ట్ షాపులు నిర్వహించకూడదని ఒకవేళ తీర్మానాన్ని ఉల్లంఘిస్తే 50 వేల జరిమానా విధిస్తామంటూ తీర్మానంలో పేర్కొన్నారు..

**ప్రతి పక్ష ఎమ్మెల్యే గా ఉన్నపుడే బెల్ట్ షాపుల నిర్మూలన నిర్ణయం**

2018 లో ఎమ్మెల్యేగా గెలిచినపుడే రాజ్ గోపాల్ రెడ్డి గారు గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్మూలించాలని పిలుపునిచ్చారు.నిర్మూలించిన గ్రామాలకు అభివృద్ధి నిదులను ఇస్తానని మాటిచ్చారు...నారాయణ్ పూర్ మండలం అల్లందేవిచెరువు టీఆర్ఎస్ సర్పంచి బెల్ట్ షాపులను నిర్మూలిస్తే తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 6 లక్షల రూపాయలు అభివృద్ధికి నిదులు ఇచ్చారు...అపుడు ప్రతిపక్షంలో ఉండడం వల్ల రాజ్ గోపాల్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయాలు అమలుకాలేకపోయాయి..2023 లో తిరిగి ఎమ్మెల్యే గా గెలవడం ప్రజాప్రభుత్వం అదికారంలోకి రావడంతో తన నిర్ణయాన్ని అమలులోకి తీసుకొచ్చాడు...అమలు ఫలితంగా మునుగోడు నియోజకవర్గ గ్రామాలలో వస్తున్న ఫలితాలతో పక్క నియోజకవర్గ పల్లెల్లోని ప్రజలు కూడా బెల్ట్ షాపులను మూసివేసే దిశగా ముందుకుసాగుతున్నారు..మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి గారిని స్ఫూర్తిగా తీసుకొని పల్లెలు బెల్ట్ షాపుల నిర్మూలనకు శ్రీకారం చుడుతున్నాయి..

# ఫోటోగ్రఫీ...గత చరిత్రకు సాక్షి

- **ఫోటో, వీడియో జర్నలిస్టుల సేవలు అమూల్యం**
- **ఫోటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించకపోవడం బాదాకరం**
- **కుటుంబాన్ని పోషించలేక ఇబ్బందులు పడుతున్నారు**
- **బీజేపీ అధికారంలోకి వస్తే వారి సమస్యలన్నీ పరిష్కరిస్తాం**
- **కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**
- **ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో, వీడియో జర్నలిస్టులను సన్మానించిన కేంద్ర మంత్రి**



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 19:**

‘‘ఫొటో, వీడియో అంటే ఒక క్షణాన్ని మాత్రమే బంధించదు... ఆ క్షణం వెనుక ఉన్న చరిత్రను బంధిస్తుంది. మనం మరచిపోయే ఎన్నో జ్ఞాపకాలను ఫొటో, వీడియో గ్రఫీ మన కోసం భద్రపరుస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కెమెరా పట్టుకున్న వ్యక్తి మాత్రమే కాదు... గత చరిత్రకు, వర్తమాన కాలానికి సాక్షి‘‘అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అతిథి గ్రుహంలో ఫోటో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. అనంతరం కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టుల సేవలను కొనియాడారు.ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫొటో, వీడియో జర్నలిస్టులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు. వెయ్యి పదాలు చెప్పలేని భావాన్ని ఒక్క ఫొటో చెబుతుంది. లక్ష అక్షరాల సారాంశాన్ని ఒకే ఒక్క ‘చిత్రం’ ఆవిష్కరిస్తుంది. ఫొటో, వీడియో అంటే ఒక క్షణాన్ని మాత్రమే బంధించదు... ఆ క్షణం వెనుక ఉన్న చరిత్రను బంధిస్తుంది. మనం మరచిపోయే ఎన్నో జ్ఞాపకాలను ఫొటో, వీడియో గ్రఫీ మన కోసం భద్రపరుస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కెమెరా పట్టుకున్న వ్యక్తి మాత్రమే కాదు... కాలానికి సాక్షులు కూడా. ప్రజాస్వామ్యంలో ప్రజలకు నిజాన్ని చూపించడం ఎంతో ముఖ్యం. మాలాంటి నాయకులు ప్రసంగిస్తారు... ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటాయి... కానీ ఆ నిర్ణయాల ప్రభావాన్ని ప్రజల జీవితాల్లో కెమెరా ప్రపంచానికి చూపిస్తుంది. సభలో తీసిన ఒక ఫొటో, గ్రామంలో తీసిన ఒక ఫొటో, ప్రజల సమస్యను చూపించే ఒక ఫొటో—ప్రభుత్వాలపై బాధ్యతను గుర్తు చేస్తాయి. ఒక ఫొటో, ఒక వీడియో ప్రభుత్వాన్ని ప్రశ్నించగలదు. చేసిన మంచి పనులకు వెన్నున్నుగా నిలిచే సాక్ష్యంగా నిలవగలదు. ఫొటోగ్రఫీ విమర్శించే శక్తి మాత్రమే కాదు... మంచి పనిని గుర్తించే శక్తి కూడా. ఫొటోగ్రాఫర్‌కు, వీడియో గ్రఫర్ కు కావాల్సింది కెమెరా మాత్రమే కాదు. “కెమెరా చేతిలో ఉండటం వేరు... కెమెరా వెనుక బాధ్యత ఉండటం వేరు. ఏది చిత్రీకరించాలి? ఏ క్షణాన్ని ప్రజలకు చూపించాలి? బాధలో ఉన్న వ్యక్తి గౌరవాన్ని ఎలా కాపాడాలి? నిజాన్ని వక్రీకరించకుండా ఎలా చూపించాలి?..అనే అంశాలు చాలా ముఖ్యం. ముఖ్యంగా ఈ సోషల్ మీడియా యుగంలో మీపై మరింత బాధ్యత పెరిగింది. ఒక ఫొటో, ఒక బైట్ నిమిషాల్లో ప్రపంచమంతా చుట్టేస్తుంది. వైరల్ కావడం కంటే నిజం ముఖ్యమనే విషయాన్ని మర్చిపోవద్దు. ఏఐ యుగంలో ఫోటోలు, వీడియోల మార్ఫింగ్ పై అప్రమత్తంగా ఉండాలి. నిజం చెప్పాలంటే.... మనం జీవితంలో ఎన్నో కోల్పోతాం. మనతో ఉన్న వాళ్లంతా ఏదో ఒకరోజు దూరమవుతారు. ఇల్లు, వయసు, ఊరు కూడా మారొచ్చు. కానీ ఫోటో మాత్రమే చెబుతుంది. ‘‘ఇదిగో ఒకప్పుడు మనం ఇలా ఉన్నాం’’అని.బాధాకరమేందంటే... దేశంలో జరుగుతున్న పరిణామాలన్నింటినీ తన కంటితో ప్రపంచానికి చూపించే ఫోటో, వీడియో జర్నలిస్టులు పడుతున్న బాధలు ఈ ప్రభుత్వానికి పట్టడం లేదు. ఉండటానికి ఇల్లు లేక, కుటుంబాన్ని పోషించుకోలేక, చాలీ చాలని జీతాలు నెట్టుకొస్తున్నరు. కొద్దిమంది మినహా చాలా మీడియా సంస్థల యాజమాన్యాలు వారిపట్ల చిన్నచూపు చూస్తున్నాయి.ప్రభుత్వం సైతం వారిని ఆదుకోకపోవడం బాధాకరం. రోగమొచ్చి ఆసుపత్రిలో చేరితే చికిత్స చేసుకునే స్థోమత ఉండటం లేదు. వారికి ఇచ్చిన హెల్త్ కార్డులు పని చేయడం లేదు. వారికి కనీస వేతనాల్లేవు. ఉద్యోగ భద్రత లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు కనీస వేతనాలను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. అట్లాగే వారికి ఇండ్ల స్థలాలతోపాటు ఇండ్లను కూడా కట్టించి ఇవ్వాలని, ఆర్దికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. ప్రజలకు మంచి చేసేందుకు పాటుపడుతున్న ఫొటో, వీడియో జర్నలిస్టులకు నేనెప్పుడూ అండగా ఉంటా. నాకు చేతనైనంత మేరకు సాయం చేస్తా. ఈసారి తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాదు, ఇండ్లు కూడా నిర్మించి ఇస్తాం. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఏ జబ్బు వచ్చినా ఉచితంగా చికిత్స చేసుకునేలా హెల్త్ కార్డులిస్తాం. వారికి కనీస వేతనాలుసహా జీవన ప్రమాణాల మెరుగు కోసం అవసమైన అన్ని చర్యలూ తీసుకుంటామని హామీ ఇస్తున్నా.



# ‘లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్’లో న్యాయవాది నాగేశ్వరరావు పూజారికి అరుదైన గుర్తింపు

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 19:**

భారతదేశపు ప్రముఖ మ్యాట్రిమోనియల్ న్యాయ నిపుణుడు, దిశ లా ఫిర్మ్ ఫౌండర్, సీఈఓ న్యాయవాది నాగేశ్వరరావు పూజారికు అరుదైన అంతర్జాతీయ రికార్డు దక్కింది. వైవాహిక వివాదాల పరిష్కారంలో, న్యాయ సేవల రంగంలో ఆయన చేసిన విశేష కృషికి గాను ప్రఖ్యాత లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ సర్టిఫికేట్ ఆఫ్ అప్రిసియేషన్‌తో ఆయనను ఘనంగా గౌరవించింది. ప్రపంచంలోనే మొట్టమొదటి సైలాజిస్ట్ గా, అలాగే భారతదేశంలోనే అత్యుత్తమ మ్యాట్రిమోనియల్ లీగల్ ల్యూమినరీగా ఆయనకు ఈ అంతర్జాతీయ పురస్కారం దక్కింది.గడిచిన 14 సంవత్సరాల సుదీర్ఘ న్యాయవాద ప్రస్థానంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు దేశవ్యాప్తంగా వివిధ న్యాయస్థానాల్లో రికార్డు స్థాయిలో ఏకంగా 5,160 విడాకుల కేసులను దాఖలు చేసి పరిష్కరించడంలో నాగేశ్వరరావు పూజారి కీలక పాత్ర పోషించారు. కేవలం కేసులను నడపడమే కాకుండా, చట్టపరమైన అంశాలకు మానసిక వ్యూహాలను జోడిస్తూ 'సైలాజిస్ట్' అనే నూతన విభాగానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ విశిష్ట పద్ధతి ద్వారా ఎంతటి సంక్లిష్టమైన కుటుంబ, వైవాహిక సమస్యలనైనా సున్నితంగా, సమర్థవంతంగా పరిష్కరించడంలో ఆయన ప్రత్యేక ముద్ర వేశారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోనే అతిపెద్ద మ్యాట్రిమోనియల్ లా ప్రాక్టీస్‌ను నెలకొల్పిన ఆయన, ఇప్పటివరకు వెయ్యి మందికి పైగా జూనియర్ అడ్వకేట్లకు శిక్షణ ఇచ్చి మార్గదర్శిగా నిలిచారు. ప్రస్తుతం ఆయన వద్ద వంద మంది జూనియర్ అడ్వకేట్లు నేరుగా పనిచేస్తుండగా తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మరో 150 మందికి పైగా న్యాయవాదులతో కూడిన విస్తృతమైన నెట్‌వర్క్‌ను ఆయన నిర్వహిస్తున్నారు.భారతదేశానికే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో సేవలను విస్తరిస్తూ అమెరికా, బ్రిటన్, దుబాయ్ లలో కార్యాలయాలను ఏర్పాటు చేసి, ఎన్ఆర్ఐల వైవాహిక వివాదాల పరిష్కారంలో నూతన ప్రమాణాలను నెలకొల్పారు. ఆయన అందించిన ఈ అపారమైన సేవలను గుర్తించిన లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఐరోపా యూనియన్ విభాగాధిపతి డాక్టర్ ఇవాన్ గెసినా, ఇంటర్నేషనల్ ఛైర్మన్ డాక్టర్ అవినాష్ డి. సకుందే ఈ అధికారిక ప్రశంసా పత్రాన్ని జారీ చేస్తూ ఆయన సేవలను కొనియాడారు.



# ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డుకు రూ.17.72 కోట్ల నిధులు

- **మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణానికి భారీగా నిధులు**
- **31 అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు, నిధులు విడుదల**
- **రోడ్లపై పండ్ల విక్రయాలతో ఇబ్బందులు పడుతున్న వ్యాపారులకు త్వరలో ఊరట**

**ఖమ్మం వెలుతురు ఆగస్టు 19:**

ఖమ్మం నగరం నడిబొడ్డులోని ఖానాపురం హవేలీ పరిధిలో నిర్మాణంలో ఉన్న పండ్ల మార్కెట్ యార్డుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. గతంలో దీని నిర్మాణ పనులు సగంలోనే నిలిచిపోవడంతో పండ్ల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్లపైనే పండ్లను విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత & జౌళి శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంత్రి తుమ్మల కృషితో ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణం, అభివృద్ధి పనులకు రూ.17.72 కోట్ల భారీ నిధులు మంజూరయ్యాయి.ఖానాపురంలో పండ్ల వ్యాపారులకు ప్రత్యేకంగా మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో గతంలో నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ, పనులు పూర్తికాకపోవడంతో మార్కెట్ యార్డు వినియోగంలోకి రాలేదు. దీంతో పండ్ల వ్యాపారులు రోడ్ల పక్కనే వ్యాపారాలు నిర్వహించాల్సి వస్తోంది. వాహనాల రాకపోకలు, వర్షాలు, ఎండలు, పారిశుద్ధ్య సమస్యలు తదితర కారణాలతో వ్యాపారులు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు. పండ్ల వ్యాపారులకు శాశ్వతంగా, అన్ని మౌలిక వసతులతో కూడిన మార్కెట్ యార్డు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మంత్రి తుమ్మల ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు.మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ ఫలితంగా ఖానాపురం ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ యార్డు ఏర్పాటుకు, అభివృద్ధికి 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూ.1,772 లక్షలు అంటే రూ.17.72 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. మొత్తం 31 అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఈ నిధులను వినియోగించనున్నారు. ఈ పండ్ల మార్కెట్ యార్డులో వ్యాపారులు, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచేలా అభివృద్ధి పనులను రూపొందించారు. ఇందులో రూ.1.02 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ బ్లాక్-ఏ, మరో రూ.1.02 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ బ్లాక్-బి నిర్మించనున్నారు. అదేవిధంగా రూ.1.53 కోట్ల చొప్పున కమర్షియల్, ట్రేడర్స్ షాపుల బ్లాక్-ఏ, బ్లాక్-బి నిర్మాణానికి నిధులు కేటాయించారు.ప్రస్తుతం ఉన్న చిన్న ఆర్చ్ రూఫ్ షెడ్లను ట్రేడర్స్ షాపులుగా మార్చేందుకు రూ.99 లక్షలు, కొత్త కవర్ షెడ్ నిర్మాణానికి రూ.2.22 కోట్లు కేటాయించారు. 60 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎలక్ట్రానిక్ వెయింగ్ బ్రిడ్జి ఏర్పాటు కోసం రూ.26 లక్షలు, రైతుల విశ్రాంతి భవనం నిర్మాణానికి రూ.64 లక్షలు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి రూ.57 లక్షలు, 90 వేల లీటర్ల సామర్థ్యంతో ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ నిర్మాణానికి రూ.58 లక్షలు మంజూరయ్యాయి.పండ్ల మార్కెట్ యార్డు భద్రత, సౌకర్యాలు పెంచే చర్యల్లో భాగంగా చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.86 లక్షలు కేటాయించారు. యార్డు ప్రాంగణంలో సీసీ ఫ్లోరింగ్, రోడ్ల అభివృద్ధికి రూ.3.11 కోట్లు కేటాయించడం ద్వారా మార్కెట్‌లో రాకపోకలు, సరుకు తరలింపు మరింత సులభతరం కానుంది. ఇప్పటికే ఉన్న బిగ్ ఆర్చ్ రూఫ్ షెడ్లలో ట్రేడర్ల షాపుల ఏర్పాటుకు రూ.2.49 కోట్ల నిధులు కేటాయించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో టవర్ లైట్ల ఏర్పాటుకు, యార్డు విద్యుదీకరణకు కూడా నిధులు మంజూరు చేశారు.అలాగే షాపింగ్ కాంప్లెక్స్‌లు, కమర్షియల్ మరియు ట్రేడింగ్ షాపులు, చిన్న ఆర్చ్ రూఫ్ షెడ్లు, కవర్ షెడ్, బిగ్ ఆర్చ్ రూఫ్ షెడ్లలోని షాపులకు విడివిడిగా విద్యుదీకరణ పనులు చేపట్టనున్నారు. మొత్తం మార్కెట్ యార్డులోని వివిధ బ్లాకులు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు విద్యుత్ సదుపాయం కల్పించడం ద్వారా మార్కెట్ కార్యకలాపాలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయి.



## పండ్ల వ్యాపారులకు శాశ్వత పరిష్కారం


ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డు పూర్తయితే ప్రస్తుతం రోడ్లపై పండ్ల విక్రయాలు నిర్వహిస్తున్న వ్యాపారులకు శాశ్వత పరిష్కారం లభించనుంది. వ్యాపారులు ఒకే చోట సౌకర్యవంతంగా తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడంతో పాటు, కొనుగోలుదారులకు కూడా మెరుగైన వాతావరణం ఏర్పడుతుంది. మార్కెట్ యార్డులో షాపులు, కవర్ షెడ్లు, సీసీ ఫ్లోరింగ్, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, వెయింగ్ బ్రిడ్జి వంటి సదుపాయాలు అందుబాటులోకి రావడంతో పండ్ల వ్యాపారాలకు మరింత అనుకూల పరిస్థితులు ఏర్పడనున్నాయి.సగంలో నిలిచిపోయిన పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణాన్ని పూర్తి చేసి, వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావడానికి మంత్రి తుమ్మల చేసిన ప్రత్యేక కృషికి ఖానాపురం ప్రాంత పండ్ల వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యను గుర్తించి ప్రభుత్వం ద్వారా రూ.17.72 కోట్ల నిధులు మంజూరు చేయించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డు పూర్తయితే ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రోడ్లపై వ్యాపారాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వ్యాపారులు పేర్కొన్నారు.పండ్ల వ్యాపారులకు మెరుగైన వసతులు కల్పించి, వారి వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు. ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణాన్ని పూర్తి చేసి త్వరితగతిన వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఘనంగా నిర్వహిద్దాం — ఆధునిక భారత నిర్మాణానికి ఆయన సేవలను స్మరించుకుందాం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**

భారతదేశాన్ని ఆధునిక, సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేసిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ పి. ప్రసన్న కుమార్ శర్మ పిలుపునిచ్చారు.

భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని నమ్మిన రాజీవ్ గాంధీ గారు, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో యువతకు మరింత భాగస్వామ్యం కల్పించేందుకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ గారి నాయకత్వంలో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడం ద్వారా దేశంలోని కోట్లాది మంది యువతకు ప్రజాస్వామ్యంలో ప్రత్యక్షంగా భాగస్వాములు అయ్యే గొప్ప అవకాశాన్ని కల్పించారని తెలిపారు.



### యువతకు ఓటు హక్కు —— రాజీవ్ గాంధీ చారిత్రాత్మక నిర్ణయం

దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని రాజీవ్ గాంధీ గారు భావించారని ప్రసన్న కుమార్ శర్మ అన్నారు. యువతకు కేవలం విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం మాత్రమే కాకుండా, దేశ పాలనలో వారి అభిప్రాయానికి విలువ కల్పించాలనే దూరదృష్టితో ఓటు హక్కు వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించారని చెప్పారు.

నేడు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి దేశ ప్రజాస్వామ్యంలో తన ఓటు ద్వారా భాగస్వామి అవుతున్నారంటే అందుకు రాజీవ్ గాంధీ గారి దూరదృష్టి ఒక ముఖ్యమైన కారణమని అన్నారు.

రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామం నుంచి నగరం వరకు యువతను చైతన్యపరచాలని, 18 సంవత్సరాలు నిండిన అర్హత కలిగిన ప్రతి యువతీ యువకుడు Form-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకునేలా సహకరించాలని పి. ప్రసన్న కుమార్ శర్మ పిలుపునిచ్చారు.

### భారతదేశంలో టెక్నాలజీ విప్లవానికి పునాది

రాజీవ్ గాంధీ గారి పాలన భారతదేశ ఆధునికీకరణలో ఒక కీలకమైన మలుపు అని ప్రసన్న కుమార్ శర్మ పేర్కొన్నారు. ప్రపంచం సాంకేతిక రంగంలో వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో భారతదేశం కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఆయన దూరదృష్టితో ఆలోచించారని తెలిపారు.కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్స్, సమాచార సాంకేతికత వంటి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా భారతదేశాన్ని భవిష్యత్ సాంకేతిక యుగానికి సిద్ధం చేయడంలో రాజీవ్ గాంధీ గారు కీలక పాత్ర పోషించారని అన్నారు.నేడు భారతదేశం ప్రపంచంలోని ప్రముఖ సాంకేతిక శక్తులలో ఒకటిగా ఎదగడానికి అవసరమైన ఆధునిక సాంకేతిక వాతావరణాన్ని ఏర్పరచడంలో రాజీవ్ గాంధీ కాలంలో తీసుకున్న నిర్ణయాలు ఒక ముఖ్యమైన పునాదిగా నిలిచాయని చెప్పారు.యువతకు కంప్యూటర్ విద్య, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆలోచనలు, నైపుణ్యాలపై ఆసక్తిని పెంపొందించే దిశగా ఆయన తీసుకున్న చర్యలు భవిష్యత్ తరాలకు ఎంతో ప్రయోజనం చేకూర్చాయని తెలిపారు.

### విద్య, యువత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

దేశ అభివృద్ధికి యువతే ప్రధాన శక్తి అని రాజీవ్ గాంధీ గారు విశ్వసించారని ప్రసన్న కుమార్ శర్మ అన్నారు. యువతకు మెరుగైన విద్య, ఆధునిక నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు.దేశంలోని యువత ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో పోటీపడేలా భారతదేశ విద్యా, సాంకేతిక రంగాలను ఆధునికీకరించేందుకు ఆయన ప్రయత్నించారని చెప్పారు."యువతే దేశ భవిష్యత్తు —— యువతకు అవకాశాలు కల్పిస్తే దేశానికి కొత్త భవిష్యత్తును నిర్మించవచ్చు" అనే ఆలోచనతో రాజీవ్ గాంధీ గారు పనిచేశారని అన్నారు.

### దేశ రక్షణ వ్యవస్థ ఆధునికీకరణ

భారతదేశ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడంపైనా రాజీవ్ గాంధీ గారు ప్రత్యేక దృష్టి సారించారని ప్రసన్న కుమార్ శర్మ పేర్కొన్నారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా భారత రక్షణ వ్యవస్థ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తించారని తెలిపారు.దేశ భద్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు భారత సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, రక్షణ రంగంలో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యత ఇవ్వడానికి చర్యలు చేపట్టారని అన్నారు.రతదేశం భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేలా రక్షణ రంగాన్ని ఆధునికీకరించాలనే ఆయన ఆలోచన దేశ ప్రయోజనాలకు ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు.

### గ్రామీణ భారత అభివృద్ధి, ప్రజాస్వామ్య వికేంద్రీకరణ

రాజీవ్ గాంధీ గారి దృష్టి కేవలం నగరాలు, సాంకేతిక రంగం వరకే పరిమితం కాలేదని ప్రసన్న కుమార్ శర్మ అన్నారు. గ్రామీణ భారతదేశ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, స్థానిక సంస్థలకు మరింత అధికారాలు కల్పించడం వంటి అంశాలకు కూడా ఆయన ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు.ప్రజాస్వామ్యం ప్రజల దగ్గరకు వెళ్లాలని, గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యం పెరగాలని రాజీవ్ గాంధీ గారు ఆకాంక్షించారని చెప్పారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగబద్ధమైన బలం కల్పించేందుకు ఆయన ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు భారత ప్రజాస్వామ్య చరిత్రలో ముఖ్యమైన ఘట్టాలని అన్నారు.

### దేశం కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహానేత

భారతదేశ సమగ్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య బలోపేతం, యువత భవిష్యత్తు, సాంకేతిక పురోగతి, జాతీయ భద్రత కోసం నిరంతరం ఆలోచించిన రాజీవ్ గాంధీ గారు తన జీవితాన్నే దేశానికి అంకితం చేసిన మహనీయుడని పి. ప్రసన్న కుమార్ శర్మ పేర్కొన్నారు.దేశం కోసం పనిచేస్తూ తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన రాజీవ్ గాంధీ గారి సేవలను భారతదేశం ఎప్పటికీ మరచిపోలేదని, మరచిపోకూడదని అన్నారు.ఆయన జయంతి సందర్భంగా కేవలం నివాళులు అర్పించడం మాత్రమే కాకుండా, రాజీవ్ గాంధీ గారి ఆశయాలను యువతలోకి తీసుకెళ్లడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడడం, సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఆధునిక భారతదేశ నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించాలని పిలుపునిచ్చారు.

### ప్రతి యువ ఓటరు ప్రజాస్వామ్యంలో భాగస్వామి కావాలి

18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ప్రసన్న కుమార్ శర్మ కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామం, ప్రతి పట్టణం, ప్రతి వార్డులో యువతతో సమావేశాలు నిర్వహించి ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించాలని, అర్హత కలిగిన కొత్త ఓటర్లను Form-6 ద్వారా నమోదు చేసుకునేలా సహకరించాలని సూచించారు.రాజీవ్ గాంధీ గారు యువతకు అందించిన 18 సంవత్సరాల ఓటు హక్కు కేవలం ఒక హక్కు మాత్రమే కాదని, అది దేశ భవిష్యత్తును నిర్ణయించే బాధ్యత కూడా అని అన్నారు.

### "మీ ఓటు మీ స్వరం —— మీ ఓటు మీ హక్కు —— మీ ఓటు భారతదేశ భవిష్యత్తు."

రాజీవ్ గాంధీ గారి జయంతిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక ప్రజాస్వామ్య చైతన్య దినోత్సవంగా నిర్వహించాలని, యువతలో కొత్త ఆలోచనలు, దేశభక్తి, ప్రజాస్వామ్య విలువలు, సాంకేతిక ప్రగతిపై అవగాహన పెంచాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ పి. ప్రసన్న కుమార్ శర్మ పిలుపునిచ్చారు.


పి. ప్రసన్న కుమార్ శర్మ జనరల్ సెక్రటరీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)



**పి. ప్రసన్న కుమార్ శర్మ**
**జనరల్ సెక్రటరీ**
**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)**

# రాజీవ్ గాంధీ దూరదృష్టి – యువతకు ఓటు హక్కు, దేశానికి సాంకేతిక ప్రగతి

***18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన రాజీవ్ గాంధీకి ఘన నివాళి***
***– యువత ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: కొప్పుల ప్రవీణ్ కుమార్***



భారతదేశాన్ని ఆధునిక, సాంకేతిక శక్తిగా తీర్చిదిద్దాలని కలలు కన్న దూరదృష్టి కలిగిన నాయకుడు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన ఆయన, యువతకు ప్రజాస్వామ్య వ్యవస్థలో మరింత భాగస్వామ్యం కల్పించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.

గతంలో 21 సంవత్సరాలుగా ఉన్న ఓటు హక్కు వయోపరిమితిని 18 సంవత్సరాలకు తగ్గించడం ద్వారా కోట్లాది మంది యువతకు ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ గారిదే. యువత దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తిగా ఎదగాలన్న ఆయన ఆలోచనకు ఇది నిదర్శనం.

అందుకే 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి. ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదు.. దేశ భవిష్యత్తును నిర్ణయించే బాధ్యత కూడా. రాజీవ్ గాంధీ గారు యువతపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రతి యువ ఓటరు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలి.

అదేవిధంగా, భారతదేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ విప్లవానికి రాజీవ్ గాంధీ గారి దూరదృష్టి బలమైన పునాది వేసింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దేశ అభివృద్ధికి కీలకమవుతాయని ఆయన అప్పుడే గుర్తించారు. ఆ కాలంలోనే ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం ద్వారా 21వ శతాబ్దపు భారత దేశానికి బాటలు వేశారు.

ఈరోజు మనం కంప్యూటర్లు, డిజిటల్ టెక్నాలజీ, సమాచార వ్యవస్థలు, ఆధునిక కమ్యూనికేషన్ రంగాల్లో సాధిస్తున్న పురోగతికి అప్పట్లో రాజీవ్ గాంధీ గారు తీసుకున్న దూరదృష్టి నిర్ణయాలు ఒక ముఖ్యమైన పునాదిగా నిలిచాయి. ఆయన కలలుగన్న ఆధునిక భారతదేశాన్ని నిర్మించాల్సిన బాధ్యత నేటి యువతపై ఉంది.

రాజీవ్ గాంధీ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత విద్య, విజ్ఞానం, సాంకేతికతతో ముందుకు సాగాలి. ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి.

రాజీవ్ గాంధీ గారి సేవలకు ఘన నివాళులు అర్పిస్తూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి వెంటనే ఓటరుగా నమోదు చేసుకుని తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని పిలుపునిస్తున్నాను.



**కొప్పుల ప్రవీణ్ కుమార్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి**

# ఉద్యోగులారా... మీరు చేసే యుద్ధంలో మేమే ముందుంటాం

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 19:**

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ఈనెల 27 నుండి ఉద్యోగ సంఘాల జేఏసీ చేపట్టిన పోరుబాటకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు చేసే యుద్ధంలో బీజేపీ సైనికులే ముందుండి పోరాడేందుకు సిద్ధమన్నారు. "ఈ యుద్ధంలో మీ కంటే ముందు మేమే ఉంటాం. పోలీసులు లాఠీఛార్జ్ చేస్తే ఆ దెబ్బలు మేమే తింటాం. తూటాలు పేలిస్తే ఆ తూటాలకు మేమే బలయ్యేందుకు సిద్ధం"అ ని భరోసా ఇచ్చారు. జేఏసీలో ఒకరిద్దరు నాయకులు ప్రభుత్వానికి అమ్ముడుపోయి ఉద్యమాన్ని వాయిదా వేయడం పరిపాటిగా మారిందని, అట్లాంటి వాళ్లను ఇకపై జేఏసీలో కొనసాగించవద్దని కోరారు. గత రెండున్నరేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం, అంతకుముందు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుండా తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. బుధవారం రోజున ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫొటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. సమాజానికి ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తదితరులతో కలిసి ఉద్యోగుల జేఏసీ పోరుబాటుకు మద్దతుగా మాట్లాడారు. ఏమన్నారంటే....ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27 నుండి పోరుబాటుకు కార్యాచరణ రూపొందించడాన్ని స్వాగతిస్తున్నాం. ఇన్నాళ్లకైనా ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు కళ్లు తెరిచి ఉద్యోగ, ఉపాధ్యాయులు పడుతున్నబాధలను గుర్తించి పోరుబాటకు సిద్ధమైనందుకు సంతోషంగా ఉంది. భారతీయ జనతా పార్టీ పక్షాన ఉద్యోగ సంఘాల జేఏసీకి సంఘీభావం ప్రకటిస్తున్నాం.రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షన్ల పరిస్థితి దారునంగా ఉంది. పీఆర్సీని అమలు చేయడం లేదు. హెల్త్ కార్డులు పని చేయడం లేదు. 6 డీఏలు పెండింగ్ లో ఉన్నాయి. ఉద్యోగులకు రావాల్సిన దాదాపు 2 వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లుల బకాయిలు చెల్లించడం లేదు. ఇప్పటికీ 317 జీవో బాధితులకు న్యాయం చేయలేదు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసులను అమలు చేస్తామని హామీని మర్చిపోయారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత స్కీంను అమలు చేస్తామన్న హామీకి దిక్కు లేదు.వీటికోసం పైరవీలు చేస్తే సరిపోదు.. పోరాడితే సమస్యలు పరిష్కారమవుతాయని నేను మొదటి నుండి చెబుతూనే ఉన్నాను. కానీ రెండున్నరేళ్లుగా పట్టించుకోని జేఏసీ నాయకులు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి ఉద్యమించేందుకు సిద్ధం కావడం అబినందనీయం. అయితే ఉద్యోగ జేఏసీ సంఘాలు కార్యాచరణ ప్రకటించడం, ప్రభుత్వం తూతూ మంత్రంగా హామీ ఇవ్వగానే రద్దు చేసుకోవడం అలవాటుగా మారింది. ఆనాడు కేసీఆర్ పాలనలో, ఈనాడు కాంగ్రెస్ పాలనలోనూ అట్లనే వ్యవహరించాయి. రెండూ మోసపూరిత పార్టీలే. ఉద్యోగులు పదవీ విరమణ రోజే బెన్ ఫిట్స్ అన్నీ



చెల్లిస్తామని మోసం చేశారు. రిటైర్డ్ బెన్ ఫిట్స్ అందక చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లిస్తామన్నారు. ఆ బకాయిల కోసం సెక్రటేరియట్ చుట్టూ తిరుగుతున్నారు. ఆ రెండు పార్టీల మాటలు నమ్మితే మోస పోతారు.అందుకే కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు. మీ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడండి. జేఏసీ నాయకులారా... మీరు రాజీ పడొద్దు. కాంప్రమైజ్ అయ్యే నాయకులను జేఏసీలో కొనసాగనీయొద్దు. బలమైన జేఏసీ నాయకత్వాన్ని ఎన్నుకోండి. మీ సొంత లాభం కోసం ప్రభుత్వంతో చర్చలని చెప్పి మీ సొంత పనులు పూర్తికాగానే ఉద్యమాన్ని వాయిదా వేసే వాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి. ఎందుకుంటే ఉద్యోగుల కోసం నిజాయితీగా పోరాడింది బీజేపీ. 317 జీవోపై ఉద్యోగుల పక్షాన యుద్ధం చేసి జైలుకు పోయింది మేం. లాఠీ దెబ్బలు తిని, రక్తం చిందించింది మా బీజేపీ కార్యకర్తలు. అందుకే చెబుతున్నా ఉద్యోగుల సమస్యలపై మీరు చేసే పోరాటానికి చివరిదాకా అండగా ఉంటాం. ప్రభుత్వానికి భయపడాల్సిన అవసరమే లేదు. మీరు చేసే యుద్ధంలో మేమే ముందుంటాం. లాఠీ దెబ్బలు మేమే తింటాం. పోలీసులు తూటాలు పేలిస్తే ఆ తూటాలకు బలయ్యేందుకు మేం సిద్ధం. ఫీజు రీయంబర్స్ మెంట్ అమలు కోసం విద్యార్థుల పక్షాన యువ మోర్చా పోరాడుతోంది. రేపు వేలాది మందితో కరీంనగర్ లో నిర్వహించే ఉద్యమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పాల్గొనబోతున్నారు. ఎందుకంటే ప్రభుత్వ పతనం ఉద్యోగ సంఘాల ఉద్యమాల నుండే మొదలవుతుంది. గతంలో ఎన్నో ప్రభుత్వాలను ఉద్యమాలతో దించిన చరిత్ర జేఏసీకి ఉంది. ఉద్యోగ సంఘాల ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రంలో అన్ని సంఘాలు, నాయకులు, కవులు, కళాకారులు, కుల సంఘాలన్నీ ఏకమై కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో చేసిన మోసాలపై ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లాలని కోరుకుంటున్నా. ఉద్యోగులు, ఉపాధ్యాయులతోపాటు ఇచ్చిన హామీల అమలు కోసం చేస్తున్న పోరాటాలకు బీజేపీ పూర్తి మద్దతివ్వడమే కాకుండా అవసరమైతే మీకు తోడుగా మేం కూడా ఉద్యమించేందుకు సిద్దంగా ఉన్నాం..కరీంనగర్ డెయిరీ విషయంలో రాజకీయ కోణంలో చూడొద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నా. సాఫీగా సాగుతున్న కరీంనగర్ డెయిరీ ని దెబ్బతీసి వాళ్ల ఆస్తులపై కన్నేయడం సరికాదు. లక్షలాది మంది రైతులకు మేలు చేసే సంస్థ. కక్ష సాధింపు చర్యలు సరికాదు. ఏదో ఒక పేరుతో బాగా నడిచే కరీంనగర్ డెయిరీని అప్రదిష్టపాల్జేసి రైతులకు అన్యాయం చేయాలని చూడటం దుర్మార్గం. ఒక వ్యక్తిని లక్ష్యం చేసుకుని వ్యవస్థను దెబ్బతీయడం దారణం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రత్యేకంగా ఈ డెయిరీపై దృష్టి పెట్టాలి. న్యాయం చేయాలి. ప్రభుత్వం పక్షాన సాయం చేయకపోయినా ఫరవాలేదు.. దయచేసి అన్యాయం చేయొద్దని కోరుతున్నా.

# పల్లెల సమగ్ర అభివృద్ధే ధ్యేయం

- **శంకర్పల్లి ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్, డీఎల్పీవో సతీష్ కుమార్మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో వీక్లీ రివ్యూ మీటింగ్ప్రతి గ్రామంలో తప్పని సరిగా రెండు ఫార్మ్ పాండ్స్ నిర్మించాలి అర్హులందరికీ పెన్షన్లు అందేలా పూర్తి జాగ్రత్తలు వహించాలి.**



**శంకర్పల్లి, వెలుతురు ఆగస్టు 19 :** గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల పక్కా అమలు లక్ష్యంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని శంకర్పల్లి ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం శంకర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి వారు వీక్లీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఫార్మ్ పాండ్స్ నిర్మాణం, జలసం రక్షణ చర్యలు మరియు గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై విస్తృతంగా సమీక్షించారు.

### తప్పనిసరిగా జలసిరి ఫార్మ్ పాండ్స్ నిర్మాణం

సమావేశంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామ పంచాయతీలో 'జలసిరి' పథకంలో భాగంగా తప్పనిసరిగా రెండు ఫార్మ్ పాండ్స్ నిర్మించాలని ఆదేశించారు. వీటితో పాటు కమ్యూనిటీ సోక్పిట్లు, వ్యక్తిగత ఇంకుడు గుంతలు, బోర్వెల్ రీఛార్జ్ పాయింట్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. భూగర్భ జలాల పెంపునకు ఈ జలసంరక్షణ నిర్మాణాలు ఎంతో దోహదపడతాయని ఆయన సూచించారు.

### అర్హులకే పెన్షన్లు – నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి పెన్షన్ అప్లికేషన్ ఫారమ్లను సేకరించాలని ఎంపీడీవో స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు, నిర్లక్ష్యానికి తావుండకూడదని హెచ్చరించారు. అనర్హులకు కాకుండా, కేవలం అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే పెన్షన్ అందేలా క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తి జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు.

### మూడేళ్ల ప్రణాళిక సిద్ధం చేయాలి

డీఎల్పీవో సతీష్ కుమార్ డి ఎల్ పి వో సతీష్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా గ్రామాలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించాలన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా గ్రామాల సర్పంచ్లతో సంప్రదించి, రాబోయే సంవత్సరానికి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన పనుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో మండల పరిషత్ అధికారి గిరిరాజు, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగభూ షణం, మండలంలోని టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు , ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రముఖ నిర్మాత స్వర్గీయ వేదరాజు శ్రీనివాస్ కుటుంబ సభ్యుల మరకత శివాలయ దర్శనం



**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 19 :** 'అందరూ హీరోలే', 'మడత కాజా', 'సంఘర్షణ' వంటి విజయవంతమైన చిత్రాల నిర్మాత, టీంబు కన్స్ట్రక్షన్స్, శ్రీ గాయత్రీ రెసిడెన్సీస్, మన్యం కన్స్ట్రక్షన్స్ అధినేత, ప్రముఖ రియల్ ఎస్టేట్ బిల్డర్ కీర్తిశేషులు వేదరాజు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మండల పరిధిలోని చెందిప్ప గ్రామంలో వెలిసిన ప్రముఖ మరకత శివాలయాన్ని దర్శించుకున్నారు. వేదరాజు శ్రీనివాస్ గారి ధర్మపత్ని శ్రీమతి వేదరాజు సుధా, కుమార్తె వేదరాజు చిన్మయి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివునికి అభిషేకం, అర్చనలు జరిపించి మహాదేవుని ఆశీస్సులు అందుకున్నారు. వీరితో పాటు ప్రముఖ వ్యాపారవేత్త కృపానందం, ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్ట్, రైటర్, యాంకర్ నడాధూర్ కృష్ణవేణి శఠకోపన్ కూడా ఈ మహాదేవుని పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఆలయానికి విచ్చేసిన వీరికి దేవాలయ కమిటీ సభ్యులు భీమ్రెడ్డి ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ కమిటీ మెంబర్ భీమ్రెడ్డి వేదరాజు సుధా, చిన్మయి, ఇతర ప్రముఖులను శాలువాతో సత్కరించి, మరకత శివుడి పవిత్ర చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంతల పూడ్చివేతకు సొంత నిధులు

- **ఎన్నికల్లో ఓడినా ప్రజలకు అండగా నిలుస్తున్న శేఖ్ ఇలియాస్**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 19:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని వెంకటరమణ కాలనీలో శ్రీ సరస్వతి అమ్మవారి దేవాలయ శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం ఈ నెల 21, 22, 23 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ కాలనీలు, గ్రామాల నుంచి భక్తులు రానున్న నేపథ్యంలో దేవాలయానికి వెళ్లే రహదారి గుంతలమయంగా మారి, వర్షపు నీరు నిలవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి.దీంతో ఎంఐఎం సీనియర్ నాయకుడు శేఖ్ ఇలియాస్ తన సొంత నిధులతో రహదారిపై సన్న చిప్స్, కంకర వేయించి గుంతలను పూడ్చివేయించారు. ప్రజల సౌకర్యం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవత్వం చాటుకున్నారు.మున్సిపల్ ఎన్నికల్లో 22వ వార్డు నుంచి ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమి చెందినప్పటికీ, శేఖ్ ఇలియాస్ కాలనీలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని స్థానికులు తెలిపారు. ఎన్నికల్లో ఓడినా ప్రజలకు అండగా నిలుస్తున్న శేఖ్ ఇలియాస్ లాంటి నాయకులు తమకు కావాలని వారు పేర్కొన్నారు.

# సముద్ర పాలనపై అంతర్జాతీయ సదస్సు ముగింపు



**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 19 :** సముద్రాలు, జవాబుదారీతనం, అంతర్జాతీయ చట్టం, ప్రపంచ పాలనపై విస్తృత చర్చలకు వేదికగా నిలిచిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ముగిసింది. మండల పరిధిలోని దంతాన్ పల్లి లో గల ఇక్ఫాయ్ లా స్కూల్లో ఐ ఎఫ్ హెచ్ ఈ హైదరాబాద్ ఆధ్వర్యంలో "ఓసియన్స్ అకౌంటబిలిటీ అండ్ గ్లోబల్ గవర్నెన్స్ ఇంటర్ డిసిప్లినరీ పర్స్పెక్టివ్స్ ఆన్ ద లా ఆఫ్ ద సీ" అంశంపై నిర్వహించిన సదస్సు బుధవారం ఇక్ఫాయ్ లా స్కూల్లోని న్యూ ఎఫ్ ఓ ఎల్ కాన్ఫరెన్స్ హాల్లో ముగింపు కార్యక్రమంతో విజయవంతంగా ముగిసింది.ముగింపు కార్యక్రమంలో ఇక్ఫాయ్ లా స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. పి. రవిశేఖరరాజు మాట్లాడుతూ.. సముద్రాలకు సంబంధించిన సమకాలీన సవాళ్లను అర్థం చేసుకోవడంలో అంతర్జాతీయ చట్టం, ప్రపంచ పాలనతో పాటు అంతరశాస్త్రీయ చర్చలు ఎంతో కీలకమన్నారు.ఇక్ఫాయ్ లా స్కూల్ డీన్ ప్రొఫెసర్ డా.వై. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. సముద్ర చట్టంపై అవగాహన పెంపొందించేందుకు విద్యా సహకారం, జ్ఞాన మార్పిడి, అంతర్జాతీయ అకాడమిక్ భాగస్వామ్యాలు అవసరమని పేర్కొన్నారు. సి ఎల్ ఆర్ పి ఎస్ కోఆర్డినేటర్ డా. సాయన్ దాస్ సదస్సు నివేదికను సమర్పించి, రెండు రోజులపాటు జరిగిన చర్చలు, ముఖ్యాంశాలు, ఫలితాలను వివరించారు.ముఖ్య అతిథిగా హాజరైన వచస్పతేయ్ పార్ట్నర్స్, న్యూఢిల్లీ ఫౌండింగ్ అండ్ మేనేజింగ్ పార్ట్నర్ శ్రీ ప్రణవ్ రైనా మాట్లాడుతూ.. సముద్ర పాలనలో చట్టం, జవాబుదారీతనం, సమర్థవంతమైన పాలనకు ప్రాధాన్యత ఉందన్నారు. అదే సంస్థ మేనేజింగ్ పార్ట్నర్ శ్రీ దేవాన్ష్ అగర్వాల్ మాట్లాడుతూ.. సముద్ర అంశాలపై న్యాయ పరిశోధన, అంతర్జాతీయ సహకారం, బాధ్యతాయుత మైన పాలన అవసరాన్ని వివరించారు. అనంతరం సి ఎల్ ఆర్ పి ఎస్ కో–కోఆర్డినేటర్ డా. సుమంత మెహర్ వందన సమర్పించారు. ప్రముఖ అతిథులు, వక్తలు, ప్రతినిధులు, అధ్యాపకులు, నిర్వాహకుల సహకారంతో సదస్సు విజయవంతమైందని తెలిపారు. రెండు రోజుల సదస్సులో సముద్రాలు, అంతర్జాతీ య చట్టం, జవాబుదారీతనం, ప్రపంచ పాలనకు సంబంధించిన సమకాలీన అంశాలపై పండితులు, న్యాయ నిపుణులు, ప్రతినిధులు విస్తృతంగా చర్చించారు. అంతర్జాతీయ సహకారం, న్యాయ పరిశోధన, అంతర శాస్త్రీయ దృక్పథాల ద్వారా సముద్ర పాలన సవాళ్లను అర్థం చేసుకోవడానికి ఈ సదస్సు దోహదపడింది.

# పోల్కంపల్లి గ్రామంలో మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ నేరెళ్ల శంకర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు

- **ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి కంటి పరీక్షలు చేయించుకున్న పోల్కంపల్లి గ్రామ సర్పంచ్ గుండ్ల కొండల్ గౌడ్**



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 19:** ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో మదర్ గుడ్ఐ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నేరెళ్ల శంకర్ జిలెంట్ ఐ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలోఉచితకంటి వైద్యశిబిరంనిర్వహించా రు ఈకార్యక్రమనికి ముఖ్యఅతిథిగా గ్రామసర్పంచ్ గుండ్ల కొండల్ గౌడ్ ఉపసర్పంచ్ గ్రామపం చాయతీ వార్డుసభ్యులు మరియు గ్రామకార్యదర్శి హాజరై ఉచిత కంటి వైద్య శిబిరాన్నిప్రారం భించి కంటి పరీక్షలు చేయించుకున్నారు సందర్భంగా గ్రామసర్పంచ్ కొండల్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకుని వైద్య పరీక్షలు చేయించుకోవాలి ఆరోగ్యం గా ఉండాలి అని అన్నారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేసిన మదర్ గుడ్ హెల్త్ ఫౌండే షన్ చైర్మన్ డాక్టర్ శంకర్ కి ఐ కేర్ హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .గ్రామంలోని ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేష న్ కోసం గుర్తించడం జరిగింది మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నేరెళ్ల శంకర్ మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు కంటి సమస్యలు చాలావరకు పోషకాహార లోపంతో వస్తుండేది ఇప్పుడున్న సమయంలో చాలా వరకు ప్రతిఒక్కరూ మొబైల్ ఫోన్ ఎక్కువగా యూజ్ చేయడం వలన ఆమొబైల్ రేడియేషన్తో కంటి సమస్యలు గురికావాల్సి వస్తుంది అన్నారు వీలైనంతవరకు మొబైల్ ఫోన్ లాప్టాప్ టీవీలు చూ ద్దాం ఇలాంటి వన్నీ తగ్గించుకొని ఆకుకూరలు ఆహారపదార్థాలు తీసుకున్నట్లయితే మన కంటి సమస్యలకు గురి కాకుండా ఉండగలుగుతాము అని అన్నారు ఉచిత కంటి వైద్యశిబిరంలో 300 మందికి కంటి పరీక్షలు చేసి కంటి సమస్యలు ఉన్నవారికి అద్దాలు మరియు కంటి చూపు లేని వారికి కంటి ఆపరేషన్లకు రేపర్ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ అడ్మిషన్ సుధాకర్ జిలెంట్ ఐ కేర్ హాస్పిటల్ యజమాన్యం అర్జున్ నవీన్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ


- **బీఎల్ఓలకు ముమ్మర శిక్షణ**
- **పారదర్శకంగా, పక్కాగా ఓటరు జాబితాల రూపకల్పన**
- **హాజరైన తహసీల్దార్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ యోగేష్**



**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 19 :** శంకర్పల్లి మండల పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, బీఎల్ఓ సూపర్వైజర్లకు 'ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ అనంతర ప్రక్రియలపై బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో విస్తృత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరిగిన ఈ సెషన్లో మాస్టర్ ట్రైనర్లు ఆశీర్వాదం, అక్షయ్ కుమార్ పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. డ్రాఫ్ట్ రోల్ తదుపరి చేపట్టాల్సిన క్షేత్రస్థాయి పరిశీలనలు, పాటించాల్సిన నిబంధనలు, వివిధ రకాల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలపై వారు బీఎల్ఓలకు కూలంకషంగా అవగాహన కల్పించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంకర్పల్లి మండల తహసీల్దార్ శ్రీ సురేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీ యోగేష్ కుమార్, జీహెచ్ఎంసీ నార్సింగి సర్కిల్ డీఈఈ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీ బాలకృష్ణ రెడ్డి హాజరై మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. ఎలాంటి తప్పులు లేని, పారదర్శకమైన, అత్యంత ఖచ్చితత్వంతో కూడిన ఓటరు జాబితాను రూపొందించడంలో బీఎల్ఓల పాత్ర కీలకమన్నారు. ప్రతి ఓటరు సమాచారాన్ని క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. గడువులోగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసి సర్–2026 ప్రక్రియను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిధి బీఎల్ఓలు, సూపర్వైజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 54వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- **కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**
- **కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం**



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 19:** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ 54వ డివిజన్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. UIDF నిధులతో చేపట్టనున్న CC రోడ్డు, SWG పైపులైన్ పనులకు, అలాగే మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న RCC డ్రైన్ పైప్లైన్ నిర్మాణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ బండి సంజయ్ కుమార్ గారు, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు కరీంనగర్ నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను సమన్వయంతో పూర్తి చేసి, కాలనీల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ గొట్టుముక్కల ఉమారాణి వెంకటరమణ, కార్పొరేటర్లు వంగల పవన్, బండ రమణారెడ్డి, బోయినపల్లి ప్రవీణ్ రావు, తాటి ప్రభావతి, మాసం గణేష్, గుగ్గిళ్లపు రమేష్, గాజా శివరాం, ఎన్నం ప్రకాష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చెస్ క్రీడాకారుడు శౌనక్
# నుసన్మానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 19:** స్పెయిన్లో జరిగిన ప్రతిష్టాత్మక అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్లో అద్భుత ప్రతిభ కనబరిచిన కరీంనగర్కు చెందిన యువ చెస్ క్రీడాకారుడు శౌనక్ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. కరీంనగ ర్లోని ఆర్అండ్బీ గెస్ట్హౌస్లో బుధవారం ఈ అభినందన కార్యక్రమం ఘనంగా జరిగింది. జూలై 2 నుండి ఆగస్టు 1 వరకు స్పెయిన్లో అంతర్జాతీయ చెస్ టోర్నమెం ట్ నిర్వహించబడింది. ఈ టోర్నీలో అద్భుతంగా ఆడిన శౌనక్ 175 ఎఫ్ఐడీఈ రేటింగ్ పాయింట్లు సాధించారు. చిన్న వయస్సులోనే మాస్టర్ సీఎం, ఎఫ్ఎం టైటి ల్స్ సాధించడం విశేషం. చిన్నతనంలోనే అంతర్జాతీయ స్థాయిలో అరుదైన విజయాలు సాధించి, కరీంనగర్ కీర్తిని ఇనుమడింపజేయడం జిల్లాకే గర్వకారణమని బండి సంజయ్ కొనియాడారు. ఈ సందర్భంగా శౌనక్ తల్లి దండ్రులతో పాటు కోచ్లు రామరాజు, అనూప్ కుమార్లను ప్రత్యేకం గా అభినందించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, శౌనక్ తల్లి దండ్రులు ప్రసాద్, జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో అంగరంగ వైభవంగా ఊరపోచమ్మ బోనాల ఉత్సవాలు

- **బోనమెత్తిన గ్రామసర్పం చ్ మానిపాటి శోభకుమార్**
- **పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన గ్రామసర్పంచ్ మానిపాటి శోభా కుమార్, ఉపసర్పంచ్ రాజు ముదిరాజ్, పెద్దలు వెదిరె పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు**



ఆరుట్ల గ్రామంలో బోనమెత్తిన గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్



ఆరుట్ల పోచమ్మ బోనాల పండుగ ఉత్సవాలు పాల్గొన్న వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్ ప్రజాగలం దామర భూపాల్

**మంచాల వెలుతురు ఆగస్టు 19:** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఊర పోచమ్మ బోనాల పండగ ఉత్సవాలు సందర్భంగా బోనమెత్తిన ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ పోచమ్మ దేవాలయ నిర్మాణదాత వెదిరె పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులు ముందుగా గ్రామ నడి బొట్టులోని బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఊరేగింపుగా డప్పుచప్పులతో మహిళల కోలాటంఆటపాటలతో శివసత్తుల పోతరాజుల నృత్యాలతో అంగరంగ వైభవంగా ఊర పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు అనంతరం గ్రామ సర్పంచ్ మానిపాటి శోభ కుమార్ ఉపసర్పంచ్ నూ కం రాజు ముదిరాజ్ పాలకమండలి సభ్యులు పోచమ్మ అమ్మ వారి దేవాలయ నిర్మాణదాత వె దిరె పాండు రంగారెడ్డి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పెద్దలు రంగారెడ్డి మాట్లాడుతూ ఆరుట్ల దేవాలయాల అభివృద్ధి కోసంనా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆ పోచమ్మ అమ్మవారిని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మాడుగుల కృష్ణగౌడ్ దంటు మధు సూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాజీ ఎంపిటిసి చీరాల రమేష్ మా పంచా యతీ వార్డు సభ్యులు కొండిగారి శ్రావణ్ కుమార్ పంది శేఖర్ అనంగళ్ళ జగన్నాథం మంకు మ మత వినోద్.మంద మాధవి మోహన్ రెడ్డి పున్నంరాము రావుల జంగయ్య మాలిపాటి భాను ప్రసాద్ మాడుగుల బాలమని కృష్ణగౌడ్ మొర్రిపద్మ ఐలయ్య లాలాగరి మన్నెమ్మ సాతిరి సత్యంకు రుమ సంఘం అధ్యక్షుడు రావులభాష గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ గౌడ సంఘం పెద్దలు తంగడిపల్లి నరేందర్ గౌడ్ మాడుగుల బుచ్చయ్యగౌడ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ అంతటి రాజుగౌడ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ గౌడ్ పల్లె శ్రీనివాస్ గౌడ్ కొత్త పల్లి మహేందర్ గౌడ్ తాడూ రీ రాజేందర్ రెడ్డి ప్రజాగలం దామర భూపాల్ రాజ వర్ధన్ రెడ్డి ఆనంగల్ల శ్రీకాంత్ దూసరి రాజు గౌడ్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో నవాబ్‌పేట రిజర్వాయర్‌ను నింపాలి

- సాగునీటి సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ధర్నా

**గుండాల, ఆగస్టు 19 (వెలుతురు):**

గుండాల మండలంలోని రైతాంగ సాగునీటి సమస్య లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీజేపీ గుండాల మండల అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల కారణంగా మండలంలోని రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నవాబ్‌పేట రిజర్వాయర్‌ను గోదావరి జలాలతో నింపడంతో పాటు గుండాల మండలంలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను నీటితో నింపాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాలను రిజర్వాయర్‌కు మళ్లిస్తే మండలంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి గుండాల మండలానికి గోదావరి జలాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతాంగ సమస్యలపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చెడా



నాగయ్య, మండల ఉపాధ్యక్షుడు వెంపటి సురేష్, ప్రధాన కార్యదర్శులు కప్పరి నాగిరెడ్డి, శ్రీకాంత్, ఆవుల సాయి తేజ, బీజేవైఎం మండల అధ్యక్షుడు సింగారం సోమరాజు, సీనియర్ నాయకులు ఎలిమినేటి ఎల్లయ్య, విష్ణు, సురేష్, మైపాల్ రెడ్డి, మహేష్, మహిళా నాయకురాలు సంగీతతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. గుండాల మండలానికి గోదావరి జలాలను అందించి రైతాంగ సాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మోత్కూరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే మందుల సామేల్.

**మోత్కూరు, ఆగస్టు 19, వెలుతురు :**

గ్రామీణ, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మినీ స్టేడియంలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ, రూ.17 లక్షల వ్యయంతో చేపట్టనున్న కార్యాలయ భవనం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు 4.29 ఎకరాల భూమిలో మినీ స్టేడియం లో క్రీడా మైదానం నిర్మిస్తున్నామన్నారు. ఇది క్రీడాకారులకు ఎంతో అవసరమన్నారు. క్రీడా మైదానాల్లో మెరుగైన వసతులు కల్పించి యువత క్రీడల వైపు ఆకర్షితులయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాను 1969 మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుకున్నానని విద్యార్థి దశలో ఉన్న సమయంలో ఈ చెరువు ఎట్లా ఉందో ప్రస్తుతం అలాగే ఉందన్నారు.ఈ చెరువుపై హెచ్ఎండిఏ డిపార్ట్మెంట్ అధికారులకు తెలియజేశానని ఈ చెరువును 60,70 ఏళ్ల నుంచి ఉన్న కల్వర్టు వెడల్పు చేయడం జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో రాష్ట్రంలో ఏ పథకాన్ని ప్రవేశపెట్టిన మహిళల పేరిట ప్రవేశపెడుతున్నామని, రేషన్ కార్డు నుండి ఉచిత బస్సు వరకు కొనసాగిస్తున్నామన్నారు .జామచెట్లబావి నుండి కొండాపురం వరకు మట్టిరోడ్డును త్వరలో బి.టి.పూర్తి చేయనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి ధ్యేయంగా తీర్చిదిద్దు తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్, వైస్



చైర్మన్ లింగాల నర్సిరెడ్డి , పిఎసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు,ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్ గుండగోని రామచంద్రుగౌడ్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ గజ్జి లింగమల్లు గ్రంథాలయం చైర్మన్ కోమటి మత్స్యగిరి మండల పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ,అన్నెపు పద్మ, స్థానిక నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మందుల సురేష్, బద్దం నాగార్జున రెడ్డి, పల్లపు సమ్మయ్య ఏఈ సరిత రాణి, డి.ఈ.సురేందర్ కుమార్ ఆర్ అండ్ బి ఏ.ఈ మెంట స్వామి సోషల్ మీడియా కన్వీనర్లు పాలోజు శేఖరాచారి,బందెల రవి పాల్గొన్నారు.

# ఆర్టిఏ నిబంధనలు తప్పక పాటించాలి

- స్కూల్ బస్సు డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా బస్సు జాగ్రత్తగా నడపాలి
- మండల విద్యాధికారి టి. సురేందర్ రెడ్డి

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 19:**

మండల వనరులు కేంద్రం రామన్నపేట జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం రామన్నపేట మండలం వనరుల కేంద్రంలో మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను కరెస్పాండెంట్ హెడ్మాస్టర్స్ మరియు బస్ డ్రైవర్లకు రామన్నపేట మండల విద్యాధికారి టి. సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ బస్సు డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా నడపాలని విద్యార్థులను సురక్షితంగా పాఠశాలల నుండి గమ్య స్థానాలకు చేర్పించాలని ప్రతి బస్సుకు స్కూల్ ఒక టీచర్ గాని లేదా ఆయా గాని ఉండాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక ఏఎస్ఐ సురేందర్ మాట్లాడుతూ ప్రతి బస్సు ఆర్టిఏ నిబంధనలు ప్రకారం ఉండాలని బస్సులను మితిమీరి



వేగంతో నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శేఖర్ డి. స్వామి ప్రైవేట్ పాఠశాలల కరె స్పాండెంట్ మరియు హెడ్మాస్టర్స్ టి మల్లికార్జున, జెస్ మనీ, మార్టిన్ దీప లీల, నాగరాజు, శ్రీధర్, జి. కనకదారి పాఠశాల బస్సు డ్రైవర్స్ పాల్గొన్నారు.

# వరలక్ష్మి వ్రత వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి ఆలయం

- గురువారం సాయంత్రం ఫల పంచామృత అభిషేకాలు, మంగళద్రవ్యాభిషేకాలు ప్రారంభం
- 21 శుక్రవారం ఉదయం దేవాలయంలో మహాహారతి, ప్రత్యేక పూజలు, సాయంత్రం వరలక్ష్మి వ్రతం

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 19:**

కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం వరలక్ష్మి వ్రత వేడుకలకు ముస్తాబయింది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో వరలక్ష్మి వ్రతం పర్వదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆకర్షణీయమైన పూల, విద్యుత్ అలంకరణలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈనెల 20, 21 తేదీల్లో గురువారం, శుక్రవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యభిషేకం పూజలు, వరలక్ష్మి వ్రతం ను నిర్వహిస్తున్నారు. 20వ తేదీ గురువారం రోజున సాయంత్రం 7 గంటలకు శ్రీ గణపతి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం 21వ తేదీ శ్రావణ శుక్రవారం – వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 7.30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, మహా హారతి, సాయంత్రం 6.30 గంటలకు వరలక్ష్మి వ్రతము, సామూహిక కుంకుమార్చన అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. ముఖ్యంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టత ఉంది. ఇక్కడి దేవాలయంలో కొలువైన





శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు అదృష్ట దేవతగా భావిస్తుంటారు. ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేపట్టిన మహిళలకు లక్ష్మీదేవి అనుగ్రహం, సకల సంపదలు, కుటుంబాల శ్రేయస్సు లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. 20, 21తేదీల్లో శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు, వరలక్ష్మి వ్రత వేడుకలకు సమస్త భక్తులు , మహిళలు తరలివచ్చి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ డే

**మోత్కూర్, ఆగస్టు 19,వెలుతురు :**

మోత్కూరు మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పట్టణ,మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోమటి జనార్దన్ అధ్యక్షతన ఫోటోగ్రఫీ పితామహుడు డాగురేకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు . తదనంతరం ఫోటోగ్రఫీ జెండాను ఎగరవేశారు . జెండా ఎగరవేసిన తరువాత శారద క్లినిక్ లో పండ్ల పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడు తూ ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కూడా ఆధునిక టెక్నాలజీ ఏఐని అందిపుచ్చుకొని ఫోటోగ్రఫీ రంగంలో మరింత అభివృద్ధి చెందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అమరవాది వెంకటే శ్వర్లు,ఉపాధ్యక్షులు ఎండీ అస్లామ్, కోశాధికారి ఎండీ సాజిత్, సహాయ కార్యదర్శి గుండు మహేష్,భరోసా మండల అధ్యక్షులు ఉప్పల రాజశేఖర్,జిల్లా సభ్యులు పెండం మహేష్ ,పులకరం వేణు,మాజీ అధ్యక్షులు గుండు శ్రీను ,చీమల వీరస్వామి,సీనియర్ ఫోటోగ్రాఫర్ చేపూరి అనిల్,గోడిశాల రమేష్,ఎండీ జిక్కి,ఎండీ జలాల్,పందుల



ప్రవీణ్,ఎడ్ల ప్రవీణ్, కూరె ళ్ళ విష్ణు,కూరెళ్ళ రాజశేఖర్,పెద్ది సాయి,బూడిద మహేష్, తండ్రల మహేష్, జటంగి ప్రవీణ్, భాస్కర్,నజీర్,కోమ్ము సైదులు పురుగుల గణేష్, పాలదుగు ప్రవీణ్,కూరెళ్ళ రమేష్,, పట్టణ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# రామన్నపేట మండలంలో రాత్రి పెట్రోలింగ్ పెంచాలని సిఐ కి వినతి పత్రం

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 19:**

మండలంలోని పలు గ్రామాలలో యువత రాత్రి సమయంలో బహిరం గ ప్రదేశాలలో మద్యం సేవించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని, దీనిని అరికట్టేందుకు రాత్రి సమయంలో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ, రామన్నపేట మండల అధ్యక్షులు కళ్లెం ఉపేందర్ రామన్నపేట సీఐ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రామన్నపేట మం డలంలోని,అన్ని గ్రామాలలో రాత్రి 9 గంటల తర్వాత కొంత మంది యువకులు గుంపులుగా చేరి మద్యం సేవిస్తున్నారని, దీనివలన మహిళలు, వృద్ధులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. గ్రామాలలో గొడవలు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, విద్యార్థులపై చెడు ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున పోలీస్ శాఖ వారు రాత్రి 8 పీఎం నుండి ఉదయం 12 ఏఎం వరకు ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమ ని, ఈ విషయంలో పోలీస్ అధికారులు సహకరిస్తారని



ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 19:**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన బాలరాజు, రామన్నపేట పట్టణానికి చెందిన చెరుకు సత్యనారాయణ గతంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేశారు. 2006 నుంచి 2019 వరకు విధులు నిర్వహించిన తమను జాబ్‌కార్డుల్లో పనిదినాలు 10 శాతానికి తగ్గిన కారణంగా విధుల నుంచి తొలగించినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం వీబీజీ రామ్‌జీ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా తిరిగి పనిచేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ మేరకు బుధవారం రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు, ఏపీవో వెంకన్నకు వినతిపత్రం



అందజేశారు. గతంలో సుమారు 13 సంవత్సరాల పాటు అందించిన సేవలు, తమకు ఉన్న అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పథకం అమలులో తమ అనుభవాన్ని వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని కోరారు.

తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

రామన్నపేట వెలుతురు ఆగస్టు 19:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన బాలరాజు, రామన్నపేట పట్టణానికి చెందిన చెరుకు సత్యనారాయణ గతంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేశారు. 2006 నుంచి 2019 వరకు విధులు నిర్వహించిన తమను జాబ్‌కార్డుల్లో పనిదినాలు 10 శాతానికి తగ్గిన కారణంగా విధుల నుంచి తొలగించినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం వీబీజీ రామ్‌జీ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా తిరిగి పనిచేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ మేరకు బుధవారం రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు, ఏపీవో వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. గతంలో



సుమారు 13 సంవత్సరాల పాటు అందించిన సేవలు, తమకు ఉన్న అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పథకం అమలులో తమ అనుభవాన్ని వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని కోరారు.

# రూ.కోటితో మోత్కూర్‌లో మైనర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన




**మోత్కూర్, ఆగస్టు 19,వెలుతురు :**

తాను ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన బిడ్డగా మోత్కూర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. మోత్కూర్ చెరువు కట్ట సమీపంలోని బృందావన్ కాల్వపై కొన్ని దశాబ్దాల క్రితం వరద నీరు చెరువులోకి వెళ్లేందుకు చిన్న కల్వర్టు నిర్మించారని తెలిపారు. వందలాది బస్సులు, వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుండటంతో కల్వర్టు శిథిలావస్థకు చేరిందన్నారు. ఆర్‌అండ్‌బీ నిధులు రూ.కోటితో మైనర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని, దీంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగుతాయని తెలిపారు. మోత్కూర్‌లో తమ హయాంలో ప్రధాన రహదారి, అంగడి బజార్ రహదారిని మెరుగ్గా నిర్మించా మని, ఇటీవల చెరువుకట్టకు సైతం రూ.36 లక్షలతో మరమ్మతు లు చేపట్టామని అన్నారు. మోత్కూర్ పెద్ద చెరువులో డ్రైనేజీ నీరు కలుస్తుండటంతో కనీసం చేపలు తినే పరిస్థితి లేదని ఎమ్మెల్యే తెలిపారు. చెరువు నీటిని శుద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. బృందావన్ కాల్వ మరమ్మతుల కోసం రూ.1.80 కోట్ల నిధులు మంజూరు చేయించామని తెలిపారు.

# తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 19:**

మండలకేంద్రం లో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఉదయం 11.00. గంటలకు (1) రోజు దీక్ష కార్యక్రమంనిర్వహించి, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకరికంటి రాము మాట్లాడుతూ ప్రతి కార్మికుడికి పోస్టల్ ఇన్సూరెన్స్ చేయాలి 51 జీవోను రద్దు చేయాలి. నాలుగో లేబర్ కోర్టులను రద్దు చేయాలి. ఆన్లైన్లో లేనికా కార్మికుల పేర్లు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం. మండల అభివృద్ధి అధికారి ఆవుల రాములు కి ఇవ్వడం జరిగినది. డిమాండ్స్ కనీస వేతనం ప్రతి కార్మికునికి 26000 రూ – లు ఇవ్వాలి. 2 . రెండవ పిఆర్సి ప్రతి




కార్మికునికి వర్తించాలి. 3. జి వో నెంబర్ 51 ని సవరించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల భిక్షం మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య బొడ్డు సాలయ్య దాసు నాగరాజు సాయిలు, వీరేశం బచ్చలింగస్వామి, గడ్డం ఎల్లయ్య, నల్ల సుగుణమ్మ, చిత్రకంటి శోభ, భారతమ్మ, కవిత, ప్రమీల, మంగమ్మ, జయమ్మ తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఉపాధి హామీ పథకంలో పంట కుంట కార్యక్రమం ప్రారంభం

**గుండాల,ఆగస్టు 19 (వెలుతురు):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగా గ్రామంలో వి బి జీ రాంజీ ఉపాధి హామీ పథకంలో భాగంగా మరిపడిగ గ్రామంలో రైతుల ప్రయోజనార్థం పంట కుంట నిర్మాణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గుడెపు కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుడెపు కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సాగునీటి వసతి కల్పించడంతో పాటు, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు పంట కుంటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. వర్షాకాలంలో లభించే నీటిని పంట కుంటల్లో నిల్వ చేసుకోవడం ద్వారా అవసరమైన సమయంలో పంటలకు నీరందించుకోవచ్చన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలోని కూలీలకు ఉపాధి కల్పిస్తూ, అదే సమయంలో రైతులకు ఉపయోగపడే శాశ్వత ఆస్తులను నిర్మించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.



రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో రైతుల సాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని పంట కుంటలు, నీటి సంరక్షణ పనులు మరింత విస్తృతంగా చేపట్టేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలు, రైతులు, కూలీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మహమ్మద్ సోనీ, కూలీలు, గ్రామస్థులు. నాయకులు. తాళ్లపల్లి లక్ష్మీనారాయణ. అనంతల చంద్రశేఖర్. పసునూరి సోమనారాయణ. శ్రీను గౌరయ్య .కాలమ్మ. నిర్మల. లక్ష్మి. చంద్రయ్యా లక్ష్మయ్య నరసయ్య యాదయ్య పాల్గొన్నారు.

# వెన్నెంపల్లిలో పల్లె దవాఖాన ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

- ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు - సంక్షేమ పథకాలపై అవగాహన

**సైదాపూర్ వెలుతురు ఆగస్టు 19:**

సైదాపూర్ మండలం వెన్నెంపల్లి గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.అనంతరం రైతు వేదికలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామస్థుల నుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలను మంత్రి స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**వెన్నెంపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు**

- గ్రామంలో ప్రతి నెల 363 మందికి రూ.93.58 లక్షల మేరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోంది.
- గ్రామంలో 21 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రెండో దశలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు త్వరలో మంజూరు కానున్నాయి.
- 35 మహిళా సంఘాలకు రూ.13.50 లక్షల వడ్డీలేని రుణాలు మంజూరు అయ్యాయి.
- 35 మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ.4.35 కోట్ల రుణాలు విడుదలయ్యాయి.
- గ్రామ రైతులకు రూ.3.30 కోట్ల రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి.
- ఏడుగురు రైతులకు రూ.35 లక్షల రైతు బీమా పరిహారం అందింది.
- 250 మంది రైతులకు రూ.7.13 కోట్ల రైతు రుణమాఫీ జరిగింది.
- 213 మంది రైతులకు రూ.6.70 లక్షల సన్నవడ్ల బోనస్ విడుదలైంది.



- గ్రామంలో 101 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు.
- గ్రామంలో రెండు మహిళా సంఘాల భవనాల నిర్మాణం చేపడుతున్నాం.
- రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి పెట్టాలి

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించుకోవాలని మంత్రి సూచించారు. రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు అడుగులు వేయాలని తెలిపారు.జలసిరి కార్యక్రమం ద్వారా ఇంకుడు గుంతలు నిర్మించుకోవడంతో పాటు, పొలాల వద్ద ఫారం పండ్లు/ఫారం పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీటికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతు భగవాన్ రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ సత్కరించారు.ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మార్చేందుకు ప్రజల సహకారం అవసరం. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకులను వినియోగించుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.కొత్త పెన్షన్లకు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలి.వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, HIV బాధితులు, తలసేమియా వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం వివిధ రకాల సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అలాగే బీసీ మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ కుట్టు మిషన్ల కోసం అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.ప్రజల వద్దకే ప్రభుత్వం – ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమం కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

# జహీరాబాద్‌లో భీమ్ ఆర్మీ నూతన పట్టణ కమిటీ నియామకం

- పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్ హుస్సేన్...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**

భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ నూతన కమిటీని నియమించారు. భీమ్ ఆర్మీ చీఫ్, ఆజాద్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్, జాతీయ అధ్యక్షుడు వినయ్ రతన్ సింగ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దు రావణ్ మాట్లాడుతూ.. వ్యవస్థలో మార్పు వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అవుతుందని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు, జీవిత విధానాన్ని ఆదర్శంగా తీసుకుని భీమ్ ఆర్మీ ముందుకు సాగుతుందని తెలిపారు. బహుజన రాజ్య సాధనే లక్ష్యంగా పనిచేస్తామని, యువతను చైతన్యపరిస్తే బహుజన రాజ్యం వైపు ఓట్లు, సీట్లు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించడం పాపం కాదని, ప్రజలు బానిసలు కాదని.. పాలకులుగా ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్ హుస్సేన్‌ను నియమించారు. భీమ్ ఆర్మీ నాయకులు బాలరాజు, జైపాల్, రాహుల్, సిద్ధార్థ్, రవీందర్, రాంచందర్, మహమ్మద్ ఫరూక్, మహమ్మద్ సద్దాం హుస్సేన్, మహమ్మద్ షఫీ హుస్సేన్, మహమ్మద్ జమీల్, అబ్దుల్ గఫార్, మహమ్మద్ మజార్, మహమ్మద్ రాయిస్ తదితరులు పాల్గొన్నారు.



# జహీరాబాద్‌లో మహిళల కోసం సీరత్‌ఉన్ నబీ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సభ

- 200 మందికి పైగా మహిళలు, విద్యార్థినుల హాజరు

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**

జమీయత్ ఉలమా వ హుఫ్ఫాజ్ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక జామియా గుల్షన్ ఖైర్ ఉన్నిసాలో బుధవారం మహిళల కోసం ప్రత్యేక సీరత్‌ఉన్ నబీ "ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం"సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 200 మందికి పైగా మహిళలు, విద్యార్థినులు హాజరై ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలోని వివిధ అంశాలను తెలుసుకున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్ ఖాసిమీ, విజ్డమ్ స్కూల్ జహీరాబాద్ చైర్మన్, 'ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గృహ జీవితం' అనే అంశంపై ప్రత్యేకంగా ప్రసంగించారు. కుటుంబ సభ్యులతో ప్రేమ, ఆప్యాయతతో మెలగడం, పరస్పర హక్కులు, బాధ్యతలు, ఇస్లామిక్ కుటుంబ వ్యవస్థ వంటి అంశాలను సీరత్ వెలుగులో వివరించారు.ప్రవక్త మహ మ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని మహిళలు తమ కు టుంబ జీవితంలో ప్రేమ, సహనం, పరస్పర గౌర వం, బాధ్యతలను పాటించాలని సూచించారు. అంతకుముందు జామియా గుల్షన్ ఖైర్ ఉన్నిసా విద్యార్థినులు సీరత్‌తయ్యిబాలోని వివిధ అంశాలపై ప్రసంగాలు చేశారు. కార్యక్రమాన్ని జామి యా నాజిమ్ మౌలానా మహమ్మద్ అతీక్ అహ్మద్ ఖాసిమీ పర్యవేక్షించగా, ముఫ్తీ మహమ్మద్ ఉమర్ ఫారూఖ్ ఖాసిమీ అతిథులు, పాల్గొన్నకి స్వాగతం పలికారు. చివరగా మౌలానా మహ మ్మద్ లయీక్ అహ్మద్ బిలాలీ కృతజ్ఞతలు తెలిపారు.



# మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరి సహకారం అవసరం

- మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్

**మానకొండూరు వెలుతురు ఆగస్టు 19:**

మానకొండూరు బాలుర ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై "నశా ముక్త్ భారత్ అభియాన్" ప్రోగ్రాంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున 'నషా ముక్త్ భారత్ అభియాన్' ద్వారా మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేం దుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు ప్రజలు సమష్టిగా కృషి చేయాలని మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి , ఫిజికల్ డైరెక్ట ర్ రమేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్సిపల్ అత్యవసర సమావేశంలో గందరగోళం

- అభ్యంతరకర వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలంటూ బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ అత్యవసర సమావేశం చైర్మన్ మహ్మద్ యూనస్ అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశం ప్రారంభంలోనే కాంగ్రెస్ కౌన్సిలర్ అరుణ్ గత సమావేశంలో ఆమోదించిన నిధుల వివరాలు వెల్లడించాలని కోరడంతో వాదోపవాదాలు మొదలయ్యాయి.సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్ మహ్మద్ నిజాముద్దీన్ అభ్యంతరకర పదజాలం ఉపయోగించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చైర్మన్ ఎదుట నిరసన, ధర్నా చేపట్టి, నిజాముద్దీన్ సభ్యులందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య ఆయా వార్డుల్లో అభివృద్ధి పనులపై తీవ్ర వాగ్వాదం జరిగింది. బీఆర్ఎస్ కౌన్సిలర్ మహ్మద్ జాకీర్ మాట్లాడుతూ తమ వార్డుల్లో మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. కాంగ్రెస్, ఎంఐఎం వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, మొరం రోడ్లు, బోర్‌వెల్ పనులు చేపట్టారని పేర్కొన్నారు. నిధుల పంపిణీలో వివక్ష జరుగుతోందన్న ఆరోపణలను ఆయన ఖండించారు. చివరికి సభ్యుల మధ్య తీవ్ర గందరగోళం నెలకొనడంతో ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే సమావేశం వాయిదా పడింది.





# హుస్నాబాద్ నియోజకవర్గంలో పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన

- ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం: -మంత్రి పొన్నం ప్రభాకర్
- దుద్దెనపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన ప్రారంభం

**వెలుతురు సైదాపూర్ మండలం, దుద్దెనపల్లి ఆగస్టు 19:**

"పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా దుద్దెనపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను ప్రారంభించారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులతో మంత్రి నేరుగా మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**దుద్దెనపల్లిలో ప్రజా పాలన ద్వారా జరిగిన అభివృద్ధి**

- ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దుద్దెనపల్లి గ్రామంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు.
- సైదాపూర్ మండలంలో మొదటి దశలో 486 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 370 ఇళ్లు పూర్తయ్యాయి. మరో 170 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి.
- నియోజకవర్గాన్ని గుడిసెలు లేని నియోజకవర్గంగా మార్చడమే లక్ష్యం. అత్యంత పేదలు, గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యతతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం.
- దుద్దెనపల్లిలో 32 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 29 ఇళ్లు పూర్తయ్యాయి. ఇద్దరు లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోలేమని రద్దు చేసుకున్నారు.
- గ్రామంలోని 49 స్వయం సహాయక సంఘాలకు రూ.20.86 లక్షలు అందించారు.
- 50 గ్రూపులకు బ్యాంకు లింకేజీ కింద రూ.50 లక్షలు మంజూరు చేశారు.
- 982 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.3.56 కోట్లు విడుదల చేశారు.
- రైతు బీమా కింద ఇద్దరు రైతుల కుటుంబాలకు రూ.10 లక్షలు అందించారు.
- 285 మంది రైతులకు రైతు రుణమాఫీ కింద రూ.2.49 కోట్లు విడుదలయ్యాయి.
- 95 మంది రైతులకు సన్న వడ్లకు రూ.500 బోనస్ చొప్పున రూ.38 లక్షలు అందాయి.
- గ్రామంలో 136 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు.
- భూ భారతి కింద 24 మంది సమస్యలను పరిష్కరించారు.
- 29 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు.

**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు**

అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్, HIV, బోదకాలు, తలసేమియా తదితర బాధితులకు సంతృప్త స్థాయిలో పింఛన్లు మంజూరు చేయడానికి ఈ నెల 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. "అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుంది. ఎవరి సమస్యలు ఉన్నా లిఖితపూర్వకంగా ఇవ్వండి.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం" అని మంత్రి అన్నారు.

**గౌరవెల్లి ప్రాజెక్టు పనులు వేగంగా**

గౌరవెల్లి ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని, ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గౌరవెల్లి కాలువలకు భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తామని చెప్పారు. ఎల్ఎండీ నుంచి వచ్చే నీటి ప్రాజెక్టు చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, ముఖ్యమంత్రి ఆమోదం కోసం ఫైల్ పంపించామని, త్వరలోనే అనుమతి వస్తుందని తెలిపారు. ఎంఎంఆర్ కింద ఆగిపోయిన పనులకు కూడా త్వరలోనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

**వర్షాభావ పరిస్థితుల్లో నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రతి చుక్క నీటిని సంరక్షించుకోవాలని మంత్రి సూచించారు. జలసిరి కార్యక్రమం ద్వారా బోర్‌వెల్ ఇంజెక్షన్ పాయింట్లు, ఇళ్లపై నుంచి వచ్చే వర్షపు నీటిని ఒడిసి పట్టుకునే ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వర్షాలు తక్కువగా ఉన్నందున రైతులు వరి సాగు చేయకుండా ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఎరువుల వినియోగం, యాప్ ద్వారా ఆన్‌లైన్ విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలి**

గ్రామంలో ఆయిల్‌పామ్ సాగును పెద్దఎత్తున చేపట్టాలని మంత్రి సూచించారు. 200 ఎకరాల ఆయిల్‌పామ్ సాగు పూర్తి చేసిన గ్రామ పంచాయతీలకు అభివృద్ధి పనుల కోసం రూ.5 లక్షలు అందిస్తామని తెలిపారు. గ్రామాల్లో స్టీల్ బ్యాంకుల వినియోగాన్ని పెంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.

**గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి**

దుద్దెనపల్లి–మొగిలిపల్లి బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.56 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం స్లాబ్ పూర్తయిందని, జిమ్ కూడా మంజూరు చేసినట్లు వెల్లడించారు. గ్రామ సమైక్య భవనాలు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, కొత్తగా నిర్మిస్తున్న ప్రతి పనిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

**విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన**

విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని కోరారు.

**ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం**

వర్షాలు లేకపోవడంతో ప్రస్తుతం సీజనల్ వ్యాధులు తగ్గినప్పటికీ, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.



**పీఎం సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోవాలి**

ప్రజలు పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇంటిపై సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్యుత్ మరమ్మతుల కోసం కరెంట్ నిలిపివేయాల్సి వచ్చినప్పుడు ముందుగా గ్రామ ప్రజలకు సమాచారం ఇచ్చిన తర్వాతే విద్యుత్ సరఫరా నిలిపివేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**173 గ్రామాల్లో "పల్లె పల్లెకు పొన్నం అన్న"**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి నిరంతర ప్రక్రియ. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం" అని అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాల్లో "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమం ద్వారా పర్య టించి ప్రజల సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. "దుద్దెనపల్లి గ్రామంలో నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, గ్రామ సర్పంచ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నకిలీ వాట్సాప్ ప్రొఫైల్‌తో రూ.1 కోటి మోసం – 10 రోజుల్లోనే డబ్బు పునరుద్ధరణ : సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్

**సైబరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
వాట్సాప్‌లో యజమాని పేరుతో నకిలీ ప్రొఫైల్ సృష్టించి రూ.1 కోటి సైబర్ మోసానికి పాల్పడిన కేసులో ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన దీపక్ కుమార్ (37) ను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. దీపక్ కుమార్ వాటర్–ప్లాంట్ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మోసపోయిన మొత్తం రూ.1 కోటిని సురక్షితం చేసి, బాధితుడికి పూర్తిగా తిరిగి అందించారు.సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ 04.08.2026న ఒక చీరల రిటైల్ సంస్థలో పనిచేస్తున్న అకౌంటెంట్‌కు సంస్థ యజమాని పేరుతో రూపొందించిన నకిలీ వాట్సాప్ ప్రొఫైల్ నుంచి ఆర్థిక లావాదేవీకి సంబంధించిన సందేశం వచ్చిందని తెలిపారు. ఆ సందేశం సంస్థ యజమానే పంపారని నమ్మిన అకౌంటెంట్, సంస్థకు చెందిన కరూర్ వైశ్య బ్యాంక్ ఖాతా నుంచి రూ.1,00,00,000/–ను ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేశారని చెప్పారు.ఫిర్యాదు అందిన వెంటనే సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారని సీపీ తెలిపారు. దర్యాప్తులో మోసపూరితంగా బదిలీ అయిన మొత్తం Royal Moda Pvt. Ltd. పేరుతో నిర్వహిస్తున్న కార్పొరేట్ కరెంట్ ఖాతా ద్వారా మళ్లించబడినట్లు గుర్తించామని తెలిపారు. ఈ ఖాతాను మోసపూరితంగా వచ్చిన నిధులను తరలించేందుకు ★మ్యూల్ అకౌంట్★గా ఉపయోగిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని చెప్పారు.బ్యాంకు లావాదేవీలు, నిధుల కదలిక మరియు ఇతర దర్యాప్తు ఆధారాలను విశ్లేషించి నిందితుడి ఆచూకీని గుర్తించామని సీపీ తెలిపారు. దీపక్ కుమార్‌ను లక్నో, ఉత్తరప్రదేశ్‌లో 08.08.2026న అరెస్ట్ చేశామని చెప్పారు. అనంతరం అతడిని లక్నోలోని సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరచి ట్రాన్సిట్ రిమాండ్ పొందామని, ఆ తర్వాత నిందితుడిని సైబరాబాద్‌కు తీసుకువచ్చి కూకట్‌పల్లిలోని గౌరవనీయ IX అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్



ఎదుట హాజరుపరిచామని తెలిపారు. న్యాయస్థానం నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేసిందని వివరించారు.పోలీసుల వేగవంతమైన చర్యలు మరియు న్యాయస్థానం సకాలంలో జోక్యం చేసుకోవడం వల్ల మోసపోయిన రూ.1 కోటిని సురక్షితం చేయగలిగామని సీపీ తెలిపారు. గౌరవనీయ రంగారెడ్డి PDJ మార్గదర్శకత్వంలో, కూకట్‌పల్లిలోని గౌరవనీయ అదనపు జూనియర్ సివిల్ జడ్జి–కమ్–IX అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, రంగారెడ్డి వారు మోసపోయిన మొత్తాన్ని సురక్షితం చేసి పునరుద్ధరించేందుకు అవసరమైన ఉత్తర్వులను ఒక్క రోజులోనే జారీ చేశారని చెప్పారు.



# డిగ్రీ (దోస్తు) ఆన్‌లైన్ ప్రవేశాల గడువును మరో 15 రోజులు పొడిగించాలి

- **ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీ రామ్ వెంకటేష్ గారిని కలిసి విజ్ఞప్తి చేసి రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
రాష్ట్రంలో డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు ఆగస్టు 18న ముగిసిందని అధికారులు ప్రకటించిన నేపథ్యంలో డిగ్రీ ప్రవేశాల గడువును మరో 15 రోజులు పొడిగించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇంజనీరింగ్ స్పాట్ కౌన్సిలింగ్ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నందున ఇంజనీరింగ్‌లో సీట్లు రాని విద్యార్థులు డిగ్రీ కోర్సుల్లో చేరే అవకాశం ఉందన్నారు. అలాంటి విద్యార్థులకు అవకాశం కల్పించాలంటే డిగ్రీ ప్రవేశాల గడువును పొడిగించడం తప్పనిసరి అని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి డిగ్రీ ప్రవేశాల గడువును మరో 15 రోజుల పాటు పొడిగించాలని




డిమాండ్ చేశారు.అదేవిధంగా డిగ్రీలో స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరిన విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యాన్ని వర్తింపజేయాలని అన్నారు. ఆయన వెంట శ్రీకాంత్ ఉన్నారు.

# వ్యవసాయ విద్యుత్ పొదుపుకు సౌర, సూక్ష్మ నీటిపారుదలపై దృష్టి

- **రైతులను విద్యుత్ వినియోగదారుల నుంచి విద్యుత్ ఉత్పత్తిదారులుగా తీర్చిదిద్దాలి: వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. బి. గోపి ఐఏఎస్**

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 19,:**
వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని, తద్వారా వ్యవసాయ విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు పంటల వైవిధ్యీకరణ, సూక్ష్మ నీటి పారుదల, వ్యవసాయ సౌర విద్యుదీకరణ వంటి చర్యలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. బి. గోపి ఐఏఎస్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ఇండియా ఎనర్జీ సమ్మిట్ & ఎక్స్‌పో–2026 లో భాగంగా బుధవారం నిర్వహించిన గ్రామీణ భారతదేశానికి విద్యుత్ పునరుత్పాదక ఇంధనం, విశ్వసనీయ విద్యుత్ మరియు సమ్మిళిత అభివృద్ధి అంశంపై జరిగిన ప్యానెల్ చర్చలో డా. బి. గోపి ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో నీటి వినియోగం, విద్యుత్ అవసరాలు, పంటల వైవిధ్యీకరణ, సూక్ష్మ నీటిపారుదల, సౌర విద్యుదీకరణ తదితర అంశాలపై ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. వివిధ పంటలకు నీటి అవసరం భిన్నంగా ఉంటుందని, తద్వారా నీటిని ఎత్తిపోసేందుకు అవసరమయ్యే విద్యుత్ వినియోగం కూడా పంటను బట్టి మారుతుందని తెలిపారు. అయితే ప్రస్తుతం అధికంగా ఒకే పంటను సాగు చేసే ఒకే రకమైన పంట విధానం (Monocropping Pattern)వైపు వ్యవసాయం సాగుతుండటం ఆందోళన కలిగించే అంశమన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పంటల వైవిధ్యీకరణను (Crop Diversification) ప్రధాన ప్రాధాన్యతగా తీసుకుందని తెలిపారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలుగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. తక్కువ నీటి అవసరమున్న, రైతులకు లాభదాయకమైన పంటలను ప్రోత్సహించడం ద్వారా నీటిపై, వ్యవసాయ విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని వివరించారు.

### సాగు విస్తీర్ణంలో గణనీయమైన వృద్ధి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014లో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం సుమారు 1.31 కోట్ల ఎకరాలు ఉండగా, ప్రస్తుతం అది సుమారు 2.2 కోట్ల ఎకరాలకు చేరుకుందని డా. గోపి తెలిపారు. అంటే గత దశాబ్ద కాలంలో సాగు విస్తీర్ణం సుమారు 70 శాతం పెరిగిందని పేర్కొన్నారు. అదేవి ధంగా, 2014తో పోలిస్తే ప్రస్తుతం రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం మూడు రెట్లకు పైగా పెరిగిందని తెలిపారు. సాగు విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో నీటి వనరులు, విద్యుత్ వినియోగంపై ఒత్తిడిని తగ్గించేందుకు పంటల వైవిధ్యీకరణకు మరింత ప్రాధాన్యత ఇస్తూ తదనుగుణంగా వ్యవ సాయ శాఖ తక్కువ నీటితో పండే మినుము పెసర వంటి పప్పు జాతి పంటలతో పాటుగా కూరగాయ పంటలు ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించే విధంగా విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

### సూక్ష్మ నీటిపారుదలతో నీరు, విద్యుత్ ఆదా

రాష్ట్రంలో సూక్ష్మ నీటిపారుదల (Micro Irrigation)విధానాలను విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని డా. గోపి తెలిపారు. ముఖ్యంగా ఉద్యాన పంటల్లో సూక్ష్మ నీటిపారుదల విధానాలను అమలు చేయడం ద్వారా



నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, నీటిని ఎత్తిపోసేందుకు అవసరమయ్యే విద్యుత్ వినియోగాన్ని కూడా తగ్గించే అవకాశం ఉంటుందని వివరించారు. క్షేత్రస్థాయిలో సూక్ష్మ నీటిపారుదల విధానాలకు రైతుల నుంచి మంచి డిమాండ్ ఉందని ఆయన పేర్కొన్నారు.

### రైతులు విద్యుత్ వినియోగదారుల నుంచి ఉత్పత్తిదారులుగా

వ్యవసాయ విద్యుత్ వినియోగాన్ని తగ్గించే దిశగా వ్యవసాయ రంగంలో సౌర విద్యుదీకరణ (Solarisation)ను విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందని డా. గోపి అన్నారు. రైతులు కేవలం విద్యుత్ వినియోగదారులుగా కాకుండా, భవిష్యత్తులో విద్యుత్ ఉత్పత్తిదారులుగా కూడా మారేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా అవసరమైన మూలధన పెట్టుబ డికి సహకారం అందించడంతో పాటు, రైతులకు అనుకూలమైన విధానాలను రూపొందించి సమర్థవంతమైన వ్యవ స్థను ప్రభుత్వం చర్యలు చేపడుతుందని సూచించారు.

### రైతు ఉత్పత్తిదారుల సంస్థల భాగస్వామ్యంతో సౌర విద్యుదీకరణ

రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (FPOs), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (PACS) వంటి సంస్థలను సౌర విద్యుదీకరణ కార్యక్రమంలో భాగస్వాములను చేయడం ద్వారా రైతులే విద్యుత్ ఉత్పత్తి చేసే విధానాన్ని అభివృద్ధి చేయవచ్చని డా. గోపి పేర్కొన్నారు.ప్రస్తుతం వ్యవసాయ విద్యుత్ వినియోగాన్ని ఫీడర్ స్థాయిలో విభజించి (Feeder-level Segregation)పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసేందుకు ఇదే సరైన సమయమన్నారు. ప్రతి క్లస్టర్ స్థాయిలో స్వయం సమృద్ధి (Cluster-level Self-sufficiency)సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన సూచిం చారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థల భాగస్వామ్యంతో సౌర విద్యుదీకరణ, పంటల వైవిధ్యీకరణ, నీటి మరియు విద్యుత్ వినియోగాన్ని తగ్గించే కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేయవచ్చని తెలిపారు.

### సమన్వయంతో స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి

పంటల వైవిధ్యీకరణ, సూక్ష్మ నీటిపారుదల, వ్యవసాయ సౌర విద్యుదీకరణ, రైతు ఉత్పత్తిదారుల సంస్థల భాగస్వామ్యం ఈ నాలుగు అంశాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం ద్వారా వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని, విద్యుత్ వ్యయాన్ని తగ్గించడంతో పాటు రైతులకు అదనపు ఆదాయ అవకాశాలను కూడా కల్పించవచ్చని డా. బి. గోపి పేర్కొన్నారు. నీరు–విద్యుత్–వ్యవసా య రంగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా వనరుల సమర్థ వినియోగంతో పాటు స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధికి కొత్త అవకాశాలను సృష్టించవచ్చని ఆయన తెలిపారు.

# సోమారం గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

- **పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరణ..తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు**



**కరీంనగర్ జిల్లా వెలుతురు ఆగస్టు 19:**
సైదాపూర్ మండలం సోమారం గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని గ్రామస్థుల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామానికి సంబంధించిన సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలపై ప్రజలు సమర్పించిన లిఖితపూర్వక వినతి పత్రాలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకే గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు.సోమారం గ్రామానికి మొదటి దశలో 16 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అవి పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. త్వరలోనే రెండో దశలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.కొత్త పెన్షన్ల కోసం ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, తలసేమియా మరియు హెచ్ఐవీ బాధితులకు ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేస్తోందని చెప్పారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

### ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి

గ్రామంలోని రైతులు ప్రత్యామ్నాయ, లాభదాయకమైన పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. 200 ఎకరాలకు పైగా భూమి ఉన్న గ్రామాలకు అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.5 లక్షలు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించాలి

నీటి సంరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న "జలసిరి" కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకుని వర్షపు నీటిని భూగర్భంలోకి పంపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. సౌర విద్యుత్‌ను వినియోగించడం ద్వారా విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు.

### 173 గ్రామాల్లో పర్యటన

ప్రజా సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరుతున్నాయా లేదా తెలుసుకోవడం కోసం నియోజకవర్గంలో 173 గ్రామాల్లో పర్యటించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందుల అనిత అంజితో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# 95.41 గ్రాముల MDMA, 50 గ్రాముల OG Kush స్వాధీనం – ముగ్గురు డ్రగ్ పెడ్లర్లు అరెస్ట్

**సైబరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
గచ్చిబౌలి పోలీసులు, ఎస్ఓటీ సైబరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ముగ్గురు డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేసి, వారి నుంచి 95.41 గ్రాముల MDMA, 50 గ్రాముల OG Kushను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ సుమారు రూ.16.40 లక్షలు. ఈ సందర్భంగా 16 మంది డ్రగ్ వినియోగదారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ,,ఆగస్టు 11న వట్టినాగులపల్లి కింగ్డమ్ పబ్ రోడ్ వద్ద గచ్చిబౌలి పోలీసులు, ఎస్ఓటీ బృందాలు నిర్వహించిన తనిఖీల్లో డ్రగ్ పెడ్లర్ కొరిపెల్ల యశ్వంత్ సాయి షణ్ముఖ్‌ను 16 మంది వినియోగదారులతో కలిసి అరెస్ట్ చేశారు. విచారణలో యశ్వంత్‌కు MDMAను కేరళకు చెందిన మహ్మద్ రజల్ అబ్దుల్ గఫూర్, బెంగళూరుకు చెందిన నవీనా కేడీ సరఫరా చేస్తున్నట్లు వెల్లడైంది.దీంతో ప్రత్యేక పోలీసు బృందాలను కేరళ, బెంగళూరుకు పంపి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఆగస్టు 18న కేరళలోని త్రిస్సూర్‌లో మహ్మద్ రజల్



అబ్దుల్ గఫూర్‌ను అరెస్ట్ చేశారు. విచారణలో యశ్వంత్‌కు 44.41 గ్రాముల MDMA సరఫరా చేసినట్లు, ఆ డ్రగ్‌ను 'సామ్' అనే నైజీరియన్ వ్యక్తి నుంచి పొందినట్లు వెల్లడించాడు.అదే రోజు బెంగళూరులోని బేగూర్‌లో నవీనా కేడీని అరెస్ట్ చేసి, ఆమె నివాసంలో తనిఖీలు నిర్వహించగా 51 గ్రాముల MDMA, 50 గ్రాముల OG Kush లభించా యి. ఈ డ్రగ్‌ను కేరళకు చెందిన తన స్నేహితుడు అనేశ్వర్ నుంచి పొందినట్లు నవీనా విచారణలో వెల్లడించింది.మొత్తంగా 95.41 గ్రాముల MDMA, 50 గ్రాముల OG Kush, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, డ్రగ్స్ విలువ సుమారు రూ.16.40 లక్షలు ఉంటుందని డీసీపీలు తెలిపారు.డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై సైబరాబాద్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని డీసీపీలు తెలిపారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ లేదా గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే డయల్–100 లేదా సైబరాబాద్ పోలీసుల వాట్సాప్ నంబర్ 8712663061కు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డీసీపీలు తెలిపారు.



# అయ్యప్ప సొసైటీలో సైబర్ అవగాహన కార్యక్రమం.. 800 మంది పిల్లలు, యువతకు సైబర్ భద్రతపై అవగాహన

- **సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్ష కా తిరంగా – టువర్డ్స్ ఏ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ" నెలరోజుల సైబర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప సొసైటీలో సైబర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది పిల్లలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. కూకట్‌పల్లి డీసీపీ శ్రీమతి రితిరాజ్, ఐపీఎస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్న వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించే సమయం లో అప్రమత్తత, జాగ్రత్తలు పాటించడం ఎంతో ముఖ్యమని ఆమె సూచించారు.ఓటీపీ మోసాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ పెట్టుబడి పథకాలు, ఫేక్ ఉద్యోగ ఆఫర్లు, వ్యక్తుల పేరుతో జరిగే మోసాలు, ఇతర ఆన్‌లైన్ స్కామ్‌ల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డీసీపీ హెచ్చరించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరా లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయడం, ధృవీకరించని సందేశాలకు స్పందించడం చేయకూడదని తెలిపారు.యువత సైబర్ సేఫ్టీ అంబాసిడర్లుగా మారి తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, చుట్టుపక్కల ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని డీసీపీ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సుమారు 800 మంది పిల్లలు, యువత చురుకుగా పాల్గొని సైబర్ భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ మాదాపూర్ శ్రీధర్, మాదాపూర్ ఎస్‌హెచ్ఓ కె.వి. సుబ్బారావు, గిరీష్ తదితర పోలీసు అధికారులు,




సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల్లో నిరంతరం సైబర్ అవగాహన పెంపొందించ డం, కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం ద్వారా సైబర్ అవగాహన కలిగిన, సైబర్ సురక్షిత సమాజాన్ని నిర్మించేందుకు సైబరాబాద్ పోలీస్ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## రూ.800 కోట్లతో చేపట్టిన మంథని రోడ్ల

# అభివృద్ధి పనులు పనులను 18 నెలల్లో పూర్తి చేస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- **ప్రతి 15 రోజులకు మంథని రహదారి పనులపై సమీక్ష**
- **రూ.20 కోట్లతో NAC స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్**
- **కమాన్‌పూర్–మంథని నాలుగు లేన్ల రహదారికి రూ.200 కోట్లు మంజూరు చేసేందుకు సీఎం ఆమోదం తీసుకుంటాం**
- **ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి**
- **మంథనిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల, శ్రీధర్ బాబు**



**వెలుతురు మంథని(పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 19:**
మంథని నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తోందని, గత రెండున్నరేళ్లలో సుమారు రూ.800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని, ఈ పనులను 18 నెలల్లో పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మంథనిలోని గంగాపురి వద్ద రూ.20 కోట్లతో NAC స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్, మంథని–రామగుండం నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులకు రూ.21 కోట్లు, ఇతర ఆర్అండ్‌బీ రహదారి పనులకు రూ.97 కోట్లు, మంథని పట్టణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రూ.15 కోట్లతో బీటీ రోడ్లు, రూ.9 కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో నాలుగు మండలాల లబ్ధిదారులకు రేషన్ (స్మార్ట్) కార్డులు, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులు, సీఎం ఆర్ఎఫ్ చెక్కులు, మైనార్టీలకు కుట్టుమిషన్లు, మహిళా స్వశక్తి సంఘాలకు చెక్కులను మంత్రులు పంపిణీ చేశారు.

ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిన మహనీయుడు పీవీ నరసింహారావు, అజాతశత్రువు దుద్దుల శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించిన మంథని నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన సహచర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు మంథనికి రావడం సంతోషంగా ఉందన్నారు. మంథని నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ.800 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. నల్గొండలో కూడా ఇంత భారీగా నిధులు మంజూరు కాలేదన్నారు. గోదావరి నదిపై హై లెవల్ బ్రిడ్జికి రూ.125 కోట్లు, బైపాస్ రహదారికి రూ.162 కోట్లు, HAM రహదారులకు రూ.203 కోట్లు, మంథని–ఓడేడు రహదారికి రూ.60 కోట్లు తదితర పనులకు నిధులు మంజూరు చేశామని చెప్పారు.మంథని నియోజకవర్గంలోని అన్ని రహదారి పనులను 18 నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రతి 15 రోజులకు మంథని రహదారి పనులపై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలందరికీ డబుల్ రోడ్డు సౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కమాన్‌పూర్ నుంచి మంథని మున్సిపాలిటీ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి సుమారు రూ.200 కోట్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తీసుకుని, వచ్చే 15 రోజుల్లో ప్రక్రియను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. గంగాపురి వద్ద నిర్మిస్తున్న NAC స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మహిళలు, యువతకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆరు నుంచి ఎనిమిది నెలల్లో కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి వివిధ కోర్సుల్లో శిక్షణ అందిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం లభించడం సాధ్యం కాదని, ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కూడా సుమారు రూ.200 కోట్ల పనులకు నిధులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పేరును SIR ముసాయిదా జాబితాలో పరిశీలించుకోవాలని, ప్రతి ఓటు ముఖ్యమైనదేనని మంత్రి సూచించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కష్టకాలంలో కూడా మంథని ప్రజలు తమ వెంట ఉన్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి రూ.800 కోట్ల నిధులు మంజూరు చేయడం కూడా తక్కువేనని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రతిభావంతుడని, ఏ పనినైనా పూర్తి చేయగల సామర్థ్యం ఆయనకు ఉందన్నారు. దివంగత శ్రీపాదరావుతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, శాసనసభ స్పీకర్‌గా ఆయన మంచి విలువలతో పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. మంథని అభివృద్ధి కోసం ప్రతి ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకురావడంలో శ్రీధర్‌బాబు కృషి చేస్తున్నారని తెలిపారు. మంథని నియోజకవర్గంలో మంజూరైన అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో నాణ్యతతో పూర్తి చేయాలని స్థానిక నాయకత్వానికి సూచించారు. శ్రీధర్‌బాబుకు మంచి పేరు వచ్చేలా స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రైతులు, మహిళలు, చేనేత కార్మికులకు అండగా నిలుస్తోందన్నారు. ఈ ఏడాది చిలకపచ్చ రంగులో నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు అందించామని, రూ.1 లక్ష కోట్ల విలువైన పంటలను కొనుగోలు చేశామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మంథని ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యేగా ఎన్నికై, కాంగ్రెస్ అధిష్ఠానం ఆశీస్సులతో మంత్రిగా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. మంథని ప్రాంతానికి గత రెండున్నరేళ్లలో సుమారు రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మంథని పట్టణంలోని బ్రిడ్జి నుంచి బస్ డిపో వరకు రూ.15 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని, మానేరు నదిపై కూడా వంతెన మంజూరైందని చెప్పారు. మంథని మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గోదావరి నదిపై హై లెవల్ బ్రిడ్జి, అవసరమైన రహదారి విస్తరణ పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, రహదారి పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎన్నికల సమ యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, కొత్త రేషన్ కార్డుల జారీ, పాత కార్డుల్లో కొత్త లబ్ధిదారుల చేరిక, డైట్ ఛార్జీల పెంపు, కాస్మెటిక్ ఛార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు.గత పది సంవత్సరాల్లో పేదల గృహ నిర్మాణం నిర్లక్ష్యానికి గురైందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నామని చెప్పారు.మంథని ప్రాంతానికి పరిశ్రమలను తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించామని, కోకాకోలా వంటి బహుళజాతి సంస్థ మంథనిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. చిన్న సాఫ్ట్‌వేర్ కేంద్రం కూడా ప్రారంభమైందన్నారు.యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ఇంజినీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలతో పాటు ఏటీసీ , NAC స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. NAC స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు రూ.20 కోట్లు కేటాయించామని చెప్పారు. ఎనిమిది నెలల్లో కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. అప్పటివరకు సెంట్రనరి కాలనీలో ఉన్న సింగరేణి భవనాలలో నాక్ కేంద్రం నడపాలని ఆయన సూచించారు. మంథని ప్రాంతంలో ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించాలని మంత్రి సూచించారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, వరి సాగును తగ్గించాలని కోరారు. ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ గత పదేళ్లలో పెద్దపల్లి జిల్లాలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు. నిధులు కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు, నిరుద్యోగ సమస్యపై యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు యువత సమస్యలపై ఉద్యమాల్లో పాల్గొని లాఠీచార్జీలను ఎదుర్కొన్నారని తెలిపారు. గతంలో నిరుద్యోగ సమస్యపై దృష్టి పెట్టని వారు ఇప్పుడు యువతను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో ATC, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధిఅవకాశాలు కల్పిస్తున్నామని ఎంపీ తెలిపారు. యువత ఉద్యోగాలు కావాలా, కేసులు కావాలా అన్నది ఆలోచించి నిర్ణయించుకోవాలని సూచించారు.గత రెండేళ్లలో మణుగూరు–రామగుండం రైల్వే లైన్‌కు సుమారు రూ.4 వేల కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇతర అభివృద్ధి పనులకు కూడా తన కృషితో సుమారు రూ.500 కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. అనంతరం మం త్రులు వైకుంఠ రథాలను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మంథని మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, రామగుండం మేయర్ ఎం. స్వామి, డిప్యూటీ మేయర్ పారుపల్లి ఎల్లయ్య,విద్యుత్ శాఖ సలహాదారు కాచే శశిభూషణ్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఏక్లాస్‌పూర్‌లో రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన ప్రారంభం

- **ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్ జిల్లా వెలుతురు ఆగస్టు 19:**
హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం ఏక్లాస్‌పూర్ గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ భవనం ముందు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులతో మంత్రి నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను స్వీకరించి, సంబం ధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏక్లాస్‌పూర్‌లో ప్రజా పాలన ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

**ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏక్లాస్‌పూర్ గ్రామానికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను మంత్రి వెల్లడించారు.**

- **269 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రయోజనం అందుతోంది.**
- **356 కుటుంబాలకు రూ.500 గ్యాస్ సబ్సిడీ ప్రయోజనం లభిస్తోంది.**
- **గ్రామంలోని 37 స్వయం సహాయక సంఘాలకు రూ.12.56 లక్షలు మంజూరు అయ్యాయి.**
- **44 SHG గ్రూపులకు బ్యాంక్ లింకేజీ కింద రూ.4.77 కోట్లు మంజూరు అయ్యాయి.**
- **1,202 మంది రైతులకు రూ.5.50 కోట్లు రైతు భరోసా కింద అందాయి.**
- **5 మంది రైతులకు రూ.25 లక్షలు రైతు బీమా కింద విడుదలయ్యాయి.**
- **591 మంది రైతులకు రూ.4.65 కోట్లు రైతు రుణమాఫీ కింద మాఫీ అయ్యాయి.**
- **గ్రామంలో 99 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.**
- **ప్రస్తుతం గ్రామంలో 296 మందికి పెన్షన్లు అందుతున్నాయి.**

కొత్తగా వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, HIV, తలసేమియా బాధితులు తదితర అర్హులైన వారు



ఈ నెల 31వ తేదీ వరకు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి తెలిపారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రోత్సాహం


ఏక్లాస్‌పూర్ గ్రామంలో మొదటి దశలో 16 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటి నిర్మాణాలు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. రెండో దశలో కూడా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అయిన వారికి ప్రొసీడింగ్స్ అందించారు. ఇల్లు మంజూరు అయిన వారు వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

### ఆయిల్‌పామ్ సాగు, నీటి సంరక్షణపై అవగాహన

రైతులు ప్రత్యామ్నాయ, లాభదాయకమైన పంటగా ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంట్లో జలసిరి కార్యక్రమం కింద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, భూగర్భ జలాలను పెంచుకునేందుకు బోర్‌వెల్ ఇంజెక్షన్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

### ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా హుస్నాబాద్

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామానికి అందించిన స్టీల్ బ్యాంకులను ప్రజలు విస్తృతంగా వినియోగించాలని సూచించారు.ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల భాగ్యలక్ష్మి క్రాంతి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.



## రహదారుల అభివృద్ధితో ప్రజా జీవన ప్రమాణాల పెంపు

- **బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి ఆగస్టు 19:**
బుధవారం 131– కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి బాల్ రెడ్డి నగర్ లో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ దాదాపు 67.50 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....ప్రజా మౌళిక వసతుల అభివృద్ధి ద్వారానే ప్రజల జీవన ప్రమాణాల పెంపు సాధ్యమని, ప్రజలకు మౌళిక వసతులను కల్పించేందుకు గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ డివిజన్లలోని కాలనీలను అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ భద్రు, డీఈ దుర్గా ప్రసాద్, ఏఈ అభిరామ్, వాటర్ వర్క్స్ మేనేజర్ రవి, కాలనీ అధ్యక్షులు దుర్గా రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి చారి, సాయిబాబా దేవాలయం చైర్మన్ పి. సుధాకర్ రెడ్డి, కాలనీ వాసులు పి.లింగారెడ్డి, రామారావు, కార్తీక్, వెంకటయ్య, క్రిష్ణ, ప్రసాద్, కోటి రెడ్డి, అరుణా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, ఎండి.నజీర్, నార్లకంటి బాలయ్య, రాకేష్ జాలిగం, బొంబాయి శ్రీను, రమణా రెడ్డి, మహేష్, మధుకర్ రెడ్డి, రమణా రెడ్డి, ఆంజనేయులు, కళ్లెం శ్రీనివాస్, వెంకటేష్, ఖలీల్, శ్రీనాధ్, అజయ్, నాగేష్, ప్రసాద్, దిలీప్, సెర్వి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములను అందరం కలిసి కాపాడుకుందాం:భూముల పరిరక్షణ కమిటీ పిలుపు

**కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి ఆగస్టు 20:**
జగద్గిరిగుట్ట లో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన భూములను కాపాడుకుందాం అని కోరుతూ నేడు దేవాలయం వద్ద దేవాలయ భూముల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం సందర్భంగా జగద్గిరి గుట్టలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన 14 ఎకరాల ఆరు గుంటల ప్రభుత్వ స్థలం నేడు అన్యాక్రాంతమవుతుందని గత కొద్ది సంవత్సరాల నుంచి పోరాడుతున్నప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడం వల్ల ఉన్న స్థలం కూడా కోల్పోయే ప్రమాదం ఉన్నందున జగద్గిరిగుట్ట ప్రజలందరూ కలిసి ఈ స్థలాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సినటువంటి ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు గాని, రాజకీయ పార్టీల నాయకులు గాని, రెవెన్యూ అధికారులు కానీ కనీసం స్పందించడం లేదని అందుకే ప్రజలందరిని కలుపుకొని ఈ భూముల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని అన్నారు. స్థానిక రెవెన్యూ అధికారులకు అనేకసార్లు విజ్ఞప్తులు ఇచ్చినప్పటికీ వారు చేస్తున్నామని చెప్పి కూల్చకపోవడమనేది రెవెన్యూ అధికారులే ప్రోత్సహిస్తున్నట్లు కనిపిస్తోందని కమిటీ అభిప్రాయపడింది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిడిలోకి లొంగకుండా వెంటనే అక్కడ ఏర్పడ్డ అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిందిగా డిమాండ్ చేశారు. హైకోర్టు చెప్పినప్పటికీ కలెక్టర్ గారికి మరియు ఎమ్మార్వో కు వినతి పత్రం ఇచ్చినప్పటికీ కనీస స్పందన లేకపోవడం దురదృష్టకరమని, కొత్తగా వచ్చిన రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమో లేక స్వార్థం వల్లో ఆగిన కబ్జాలు మళ్ళీ మొదలయ్యాయని ఇప్పటికైనా వాటిని ఆపకపోతే ప్రజల దృష్టిలో వారు కబ్జాదారులకు సహకరించినట్టేనని భావిస్తారన్నారు. దేవాలయ స్థలాలను కాపాడుకోవడానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి మా ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. దేవాలయ భూముల పరిరక్షణ కొరకు శనివారం నాడు సంతకాల సేకరణ, ఆదివారం నాడు రిలే నిరాహార దీక్షలు మొదలు చేసి అధికారులపై ఒత్తిడి తీసుకొస్తామని దానికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జనసేన నాయకులు సతీష్, బిజెపి నాయకులు మాధవులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు రాములు ఏఐటీయుసీ కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి సదానంద్ ప్రజానాట్య మండల అధ్యక్షులు బాబు తదితరులు పాల్గొన్నారు.



# వాకిటి శ్రీహరి గారి 25 వసంతాల ప్రజా జీవితం









- ప్రజలే బలం..! సేవే లక్ష్యం
- పాతికేళ్లుగా ప్రజల మధ్యే ప్రయాణం
- మక్తల్ మట్టిలో మొదలైన ప్రస్థానం.. తెలంగాణ మంత్రివర్గం వరకు

**మక్తల్ వెలుతురు ఆగస్టు 19:**

మారుమూల ప్రాంతం నుంచి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ప్రజల సమస్యలను తన సమస్యలుగా స్వీకరిస్తూ అంచెలంచెలుగా ఎదిగి తెలంగాణ మంత్రివర్గంలో కీలక బాధ్యతలు చేపట్టిన నాయకుడు వాకిటి శ్రీహరి. ప్రజా జీవితంలో ఆయన అడుగుపెట్టి పాతికేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆయన రాజకీయ ప్రస్థానం గురించి వివరంగా.....మక్తల్ ప్రాంత ప్రజలతో మమేకమై, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ వచ్చిన శ్రీహరి రాజకీయ ప్రస్థానం కేవలం పదవుల పరంపర కాదు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటూ సాగిన నిరంతర ప్రయాణం. గ్రామీణ ప్రాంత సమస్యలు, యువత ఆకాంక్షలు, రైతులు, వెనుకబడిన వర్గాలు, మత్స్యకారులు, పశుపోషకుల సమస్యలపై ఆయన తనదైన శైలిలో స్పందిస్తూ వచ్చారు.

### ప్రజలతో మమేకమే ఆయన బలం

రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి ప్రజలతో ప్రత్యక్ష సంబంధానికే శ్రీహరి ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామాలు, పల్లెల్లో పర్యటిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారం కోసం అధికార యంత్రాంగంపై ఒత్తిడి తీసుకురావడం ఆయన రాజకీయ శైలిగా మారింది. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలను కలవకుండా, సాధారణ రోజుల్లోనూ ప్రజలకు అందుబాటులో ఉండటమే తన రాజకీయ బలంగా మలుచుకున్నారు. దీంతో మక్తల్ ప్రాంతంలో ఆయనకు ఒక ప్రత్యేకమైన ప్రజా అనుబంధం ఏర్పడింది.



### గెలుపోటములను దాటి.. కొనసాగిన ప్రయాణం

25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ఆయన తన లక్ష్యాన్ని విడిచిపెట్టలేదు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమేనని, ప్రజల విశ్వాసమే శాశ్వతమనే భావనతో ముందుకు సాగారు. కార్యకర్తలకు అండగా నిలవడం, ప్రజా సమస్యలపై స్పందించడం, అభివృద్ధి అంశాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకున్నారు.

### మక్తల్ నుంచి రాష్ట్ర రాజకీయాల్లోకి

స్థానిక స్థాయి నుంచి ప్రారంభమైన శ్రీహరి రాజకీయ ప్రస్థానం క్రమంగా రాష్ట్ర స్థాయికి విస్తరించింది. ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతలను నిర్వహిస్తూ మక్తల్ ప్రాంత అభివృద్ధి కోసం పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. తదనంతరం తెలంగాణ మంత్రివర్గంలో చోటు దక్కించుకొని క్రీడలు, యువజన సేవలు, పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమాభివృద్ధి వంటి కీలక శాఖల బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

### యువతకు కొత్త దిశ

రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే ఆలోచనతో క్రీడా రంగ అభివృద్ధికి మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వెలికితీయడం, క్రీడా మౌలిక వసతులను మెరుగుపరచడం, యువతకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నారు. క్రీడలను కేవలం పోటీలకు పరిమితం చేయకుండా యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంచే సాధనంగా చూడటం ఆయన విధానంలో కనిపిస్తోంది.

### మత్స్యకారులు, పశుపోషకుల సంక్షేమానికి ప్రాధాన్యం

గ్రామీణ కుటుంబాలకు ఉపాధి, ఆదాయ భద్రత కల్పించే మత్స్య, పశుసంవర్ధక రంగాల బలోపేతానికి కూడా శ్రీహరి ప్రాధాన్యత ఇస్తున్నారు. మత్స్యకారులకు బీమా, చేప పిల్లల పంపిణీ, మత్స్య సంపద అభివృద్ధి, మార్కెటింగ్ సదుపాయాలు వంటి అంశాలతో పాటు పశుపోషకుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు.

### ప్రజా ప్రయాణంలో మరో మైలురాయి

వాకిటి శ్రీహరి 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం ఒక నియోజకవర్గ నాయకుడి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగిన కథ మాత్రమే కాదు. ప్రజల మధ్య పాతుకుపోయిన అనుబంధం, కార్యకర్తల నమ్మకం, రాజకీయ పోరాటం, పాలనా బాధ్యతల సమ్మేళనం. మక్తల్ మట్టిలో మొదలైన ఆయన అడుగులు నేడు తెలంగాణ మంత్రివర్గం వరకు చేరాయి. పాతికేళ్ల ఈ ప్రయాణంలో పదవులు మారినా ప్రజలతో ఉన్న అనుబంధం మాత్రం కొనసాగుతూనే ఉంది. ప్రజల మధ్య మొదలైన ప్రయాణం.. ప్రజల కోసమే కొనసాగుతోంది.

### 25 ఏళ్ల ప్రస్థానం.. మరో కొత్త అధ్యాయానికి నాంది

పాతికేళ్ల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకుంటున్న వాకిటి శ్రీహరి ముందు ఇప్పుడు మరింత పెద్ద బాధ్యత ఉంది. తనపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడంతో పాటు, అభివృద్ధి ఫలాలను గ్రామీణ ప్రాంతాలకు మరింత విస్తరించడం, యువతకు అవకాశాలు పెంచడం, వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడం ఆయన ముందున్న ప్రధాన సవాళ్లు.

**మక్తల్ నుంచి మొదలైన అడుగు ప్రజల విశ్వాసంతో సాగిన పయనం..తెలంగాణ మంత్రివర్గం వరకు చేరిన ప్రస్థానం..ఇది వాకిటి శ్రీహరి 25 వసంతాల ప్రజా జీవితం**

## "పాఠశాల ఆరోగ్యం–వెల్నెస్ కార్యక్రమంతో విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రోత్సాహం"



- యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో స్కోప్ సంస్థ–మహిత సంస్థ, యూనిసెఫ్ సహకారంతో కార్యక్రమాలు

**యాదాద్రి భువనగిరి వెలుతురు ఆగస్టు 19:**

కౌమారదశ విద్యార్థుల్లో శారీరక, మానసిక, భావోద్వేగ, సామాజిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాల ఆరోగ్యం–వెల్నెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెస్సివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) ప్రతినిధులు వి . సోమ నర్సయ్య, అశ్విని, యాదగిరి, నరసింహ రాజు, వెంకటేష్ తెలిపారు. మహిత, యూనిసెఫ్ సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.కౌమారదశలో విద్యార్థుల్లో చోటుచేసుకునే శారీరక, మానసిక, భావోద్వేగ మార్పులపై శాస్త్రీయ అవగాహన కల్పించడం, అపోహలు–అనుమానాలను తొలగించ డం, సమస్యలను స్వేచ్ఛగా చర్చించుకునే వాతావరణాన్ని కల్పించడం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ దశను సానుకూలమైన అభివృద్ధి విద్యార్థులు అర్థం చేసుకునేలా మార్గదర్శనం చేస్తున్నారు.

### ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన

సమతుల్యమైన పోషకాహారం, క్రమం తప్పని శారీరక వ్యాయామం, తగినంత నిద్ర, వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. రక్తహీనత నివారణ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, స్థానికంగా మరియు సీజన్‌కు అనుగుణంగా లభించే పండ్లు, కూరగాయల ప్రాధాన్యతను వివరిస్తున్నారు. అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారం, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

### మానసిక ఆరోగ్యం–సంబంధాలపై దృష్టి

విద్యార్థుల భావోద్వేగ శ్రేయస్సు, మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమని కార్యక్రమంలో తెలియజేస్తున్నారు. భావోద్వేగాలను ఆరోగ్యకరమైన రీతిలో వ్యక్తపరచడం, అవసరమైనప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు లేదా నమ్మకమైన పెద్దల సహాయం కోరడం వంటి అంశాలను విద్యార్థులకు వివరిస్తున్నారు.తోటి విద్యార్థులతో స్నేహపూర్వక సంబంధాలు, పరస్పర గౌరవం, నమ్మకం, సహానుభూతి, బాధ్యతాయుతమైన ప్రవర్తన వంటి విలువలను పెంపొందించేందుకు ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నారు. తమ అభిప్రాయాలను గౌరవప్రదంగా వ్యక్తపరచడంతో పాటు ఇతరుల అభిప్రాయాలను అర్థం చేసుకోవడం ఆరోగ్యకరమైన సంబంధాలను నిర్మించుకోవచ్చని చెబుతున్నారు.

### లింగ సమానత్వం–బాధ్యతాయుత పౌరసత్వం

లింగపరమైన వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం, భద్రత ఉండేలా విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్నారు. లింగపరమైన పాత్రలు మార్పులకు లోబడి ఉంటాయని, కుటుంబం–సమాజంలో బాధ్యతలను సమానంగా పంచుకోవడం వల్ల



అందరికీ ప్రయోజనం కలుగుతుందని వివరిస్తున్నారు.గౌరవం, సహానుభూతి, పర్యావరణ బాధ్యత, రాజ్యాంగ విలువలు, డిజిటల్ పౌరసత్వం వంటి అంశాల ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాయుత పౌరసత్వాన్ని పెంపొందించేందుకు కార్యక్రమం దోహదపడుతోందని నిర్వాహకులు తెలిపారు. వ్యక్తిగత నిర్ణయాలకు సామాజిక ప్రభావం ఉంటుందని అర్థం చేసుకునేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు.

### మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ

పొగాకు ఉత్పత్తులు, గుట్కా, ఖైని, బీడీలు, మద్యం తదితర హానికర పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండటం, ప్రమాదకర పరిస్థితులను గుర్తించడం, అవసరమైనప్పుడు నమ్మకమైన పెద్దలు, కౌన్సిలర్లు మరియు అందుబాటులో ఉన్న సహాయక వ్యవస్థలను సంప్రదించడం వంటి అంశాలపై విద్యార్థులకు మార్గదర్శనం చేస్తున్నారు. పాఠశాల ఆరోగ్యం–వెల్నెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవడంతో పాటు, మానసికంగా దృఢంగా, సామాజికంగా బాధ్యతాయుతంగా ఎదగడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను పొందుతున్నారని స్కోప్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది సమన్వయంతో పనిచేయడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించవచ్చని తెలిపారు.



## పోచమ్మవాడలో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

- UIDF నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన నగర కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 19:**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 39వ డివిజన్ పోచమ్మవాడలో UIDF నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు ,డ్రైన్ నిర్మాణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గౌ. శ్రీ బండి సంజయ్ కుమార్ గారు, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పోచమ్మవాడలో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు, పారిశుద్ధ్య పరంగా మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ



కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావ్ , కార్పొరేటర్లు మాసం గణేష్, తాటి ప్రభావతి, బండ రమణారెడ్డి, బోయినపల్లి ప్రవీణ్ రావు, గాజా రామ శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, కో–ఆప్షన్ సభ్యులు బల్బీర్ సింగ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం గారు, ఈస్ట్ జోన్ నాయకులు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## జహీరాబాద్ పోలీస్ కార్యాలయాల్లో ఎస్పీ వార్షిక తనిఖీ

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**

వార్షిక తనిఖీల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ బుధవారం జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్, టౌన్ సర్కిల్ కార్యాలయాలను తనిఖీ చేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ, స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది కిట్ ఆర్టికల్స్, బ్యారక్స్, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. కేసులకు సంబంధించిన వాహనాల వివరాలను తెలుసుకుని, ప్రతి వాహనంపై క్రైమ్ నంబర్ నమోదు చేయాలని, కేసు ఆస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. పెండింగ్, మిస్సింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, క్రైమ్ ప్రోన్ ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి పగలు, రాత్రి బీట్ నిఘా పెంచాలని ఆదేశించారు.సీసీటీఎన్ఎస్–2.0, టీఎస్–కాప్, ఈ–సాక్ష్య, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్ తదితర సాంకేతిక వ్యవస్థలపై సిబ్బంది పూర్తి స్థాయి పట్టు సాధించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యల పరిష్కారానికి భరోసా కల్పించాలన్నారు. గ్రామ పోలీసు అధికారులు గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి, స్థానికులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. టౌన్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎస్పీ, గ్రేవ్, నాన్‌గ్రేవ్, లాంగ్ పెండింగ్ మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ కేసులపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారి పరిధిలోని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. దాబాలు, పెట్రోల్ బంకుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.జహీరాబాద్ ఇతర రాష్ట్రాలతో సరిహద్దు కలిగి ఉన్నందున అక్రమ రవాణాపై



ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నాకాబందీ నిర్వహించాలని సూచించారు. స్టేషన్, సర్కిల్ కార్యాలయాల నిర్వహణ, రికార్డులు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు ప్రకటించారు. ఎస్పీ వెంట డీఎస్పీ సైదా నాయక్, సీఐ రవి, ఎస్ఐలు ఉన్నారు.



## నూతనంగా ఎన్నికైన చేనేత కార్మిక సంఘం కార్యవర్గానికి ఘన సన్మానం

**మోత్కూర్, ఆగష్టు 19,వెలుతురు :**

నూతనంగా ఎన్నికైన చేనేత కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులకు చేనేత సహకార సంఘం సభ్యులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు వంగరి రాములు మోత్కూర్ చేనేత సహకార సంఘం కోశాధికారి పోచం కన్నయ్య మార్కండేయ చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు దోర్నాల హరీష్ మరియు కార్యదర్శి తాటి లక్ష్మణ్ గార్ల చేతుల మీదుగా నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గం చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, వారి సంక్షేమం మరియు



అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. చేనేత రంగాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సంఘం ఐక్యతతో పనిచేయాలని సూచించారు. చేనేత కార్మికుల సంక్షేమమే ల క్ష్యంగా నూతన కార్యవర్గం సాగాలని ఆకాం క్షిస్తూ, వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# మక్తల్ లో నేడే మంత్రి సీతక్క పర్యటన

- మక్తల్ అభివృద్ధికి కొత్త ఊపిరి..
- రూ.173 కోట్లతో రోడ్లు, కల్వర్టులు
- ప్రజాప్రభుత్వంలో మారుతున్న నియోజకవర్గ రూపురేఖలు
- మంత్రి వాకిటి శ్రీహరి కృషితో దశలవారీగా అభివృద్ధి పనులు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖమాత్యులు ధనసరి సీతక్క
- గురువారంనాడు మక్తల్‌లో మంత్రులు సీతక్క, వాకిటి శ్రీహరి పర్యటన

**మక్తల్ వెలుతురు ఆగస్టు 19:**

ప్రజాప్రభుత్వ పాలనలో మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోంది. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలకు ఒక్కొక్కటిగా పరిష్కారం చూపుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.మక్తల్‌ను అభివృద్ధికి చిరునామాగా, రాష్ట్రానికి రోల్‌మోడల్‌గా నిలపాలనే లక్ష్యంతో ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి మంత్రి వాకిటి శ్రీహరి నిరంతరం కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి సమాన ప్రాధాన్యతనిస్తూ రోడ్లు, వంతెనలు, కల్వర్టులు, మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

**సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి పరుగులు**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మక్తల్ నియోజకవర్గానికి విస్తృతంగా తీసుకురావడంలో వాకిటి శ్రీహరి కీలక పాత్ర పోషిస్తున్నారు. మంత్రివర్గ సహచరుల సహకారంతో వివిధ శాఖల నుంచి నిధులు, అభివృద్ధి పనులు మంజూరు చేయించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటివరకు మక్తల్ నియోజకవర్గంలో జరగని స్థాయిలో అభివృద్ధి పనులు రెండున్నరేళ్ల వ్యవధిలోనే చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.173 కోట్లతో అభివృద్ధి పనులు**

తాజాగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా మక్తల్ నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరయ్యాయి. మొత్తం రూ.173 కోట్లతో పలు రోడ్లు, కల్వర్టులు, వంతెనల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇప్పటికే పూర్తయిన పనులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కతో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించనున్నారు. కొత్తగా చేపట్టనున్న పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.

**మండలాల వారీగా నిధుల కేటాయింపు**

**మక్తల్ మండలం – రూ.16.50 కోట్లు**

**కృష్ణా మండలం – రూ.7 కోట్లు**

**నర్వ మండలం – రూ.14.90 కోట్లు**

**ఉట్కూర్ మండలం – రూ.5.30 కోట్లు**

**ఆత్మకూర్ మండలం – రూ.12.50 కోట్లు**

**అమరచింత మండలం – రూ.5.20 కోట్లు**

**హ్యామ్ రోడ్లు-రూ.100 కోట్లకు పైగా**

ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, వాగులు, కాలువలపై అవసరమైన చోట్ల కల్వర్టులు, చిన్న వంతెనలను నిర్మించనున్నారు. దీంతో ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. పంచాయితీ శాఖ నుంచే కాక రోడ్లు, భవనాల శాఖ నుంచి రూ.100కుపైగా కోట్లతో హ్యామ్ రోడ్లను ప్రభుత్వం నిర్మిస్తోంది.

**పూర్తయిన పనులకు ప్రారంభోత్సవం**

మంజూరైన పనుల్లో ఇప్పటికే రూ.3.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. వీటిని మంత్రి వాకిటి శ్రీహరి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కలు ప్రారంభించనున్నారు. అలాగే మిగిలిన పనులకు శంకుస్థాపనలు చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టనున్నారు.

**అభివృద్ధే లక్ష్యంగా.. మక్తల్ ప్రగతి పథంలో**

మక్తల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి, మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో మంత్రి వాకిటి శ్రీహరి ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి తీసుకురావడంతో పాటు, పనుల పురోగతిని



ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారు."అభివృద్ధి కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకూడదు.. మక్తల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి" అనే లక్ష్యంతో మంత్రి వాకిటి శ్రీహరి చేస్తున్న ప్రయత్నాలకు ప్రభుత్వ సహకారం తోడవడంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు, మరిన్ని ప్రాజెక్టులు, మరింత అభివృద్ధితో మక్తల్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయనే ఆశాభావం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# ప్రజలతో ముఖాముఖి కార్యక్రమానికి విశేష స్పందన

- భారీగా తరలివచ్చిన ప్రజలు
- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం
- సమస్య పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షణ.. ప్రజల వద్దకే పాలన
- వినతులపై సంబంధిత అధికారులకు ఆదేశాలు
- హౌస్ అరెస్టులపై బీఆర్ఎస్ నేతల మాటలు సిగ్గుచేటు
- 2014–2023లో ప్రతిపక్ష నేతలను ఇంటి నుంచి బయటకు రానిచ్చారా?
- నాడు నిర్బంధాలు.. నేడు ప్రజల వద్దకే పాలన
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 19:**

ప్రజా సమస్యలను నేరుగా విని, వాటికి సత్వర పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం (PwD), సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా.. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు.బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమంలో మంత్రి ప్రజల నుంచి నేరుగా




వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమం అనంతరం గాంధీభవన్‌లో మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రికి ప్రతి వినతిని పరిశీలించిన మంత్రి.. సంబంధిత శాఖలు, అధికారులు, జిల్లా యంత్రాంగానికి వాటిని పంపించి, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.....ప్రజల నుంచి వినతులు స్వీకరించడంతో కార్యక్రమం ముగిసిపోదని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుపై తీసుకున్న చర్యలను పర్యవేక్షిస్తూ.. సమస్య పరిష్కారం అయ్యే వరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని తెలిపారు. అత్యవసర సమస్యలకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని, మిగిలిన సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.ఎస్సీలు, గిరిజనులు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్‌జెండర్లు, పేదలు, అణగారిన వర్గాలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యంతో పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. 'ప్రజల వద్దకే పాలన' అనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని బాధ్యతగా స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని చెప్పారు.' కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సానుకూల దృక్పథంతో పరిశీలించి, నిబంధనల పరిధిలో సాధ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు."ప్రజల సమస్యలను వినడమే కాదు.. వాటికి పరిష్కారం చూపే వరకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రజలకు అందుబాటులో ఉండే పాలనే మా ప్రభుత్వ విధానం" అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు.

**బీఆర్ఎస్‌పై మంత్రి ధ్వజం**

హౌస్ అరెస్టుల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండిపడ్డారు.2014 నుంచి 2023 వరకు ప్రతిపక్ష నేతలను ఇంటి నుంచి బయటకు రానిచ్చారా? అని ప్రశ్నించారు.తాను మంత్రిగా ఉన్న సమయంలో కేటీఆర్ సిరిసిల్లకు వచ్చిన సందర్భంలో తనను ధర్మపురిలో హౌస్ అరెస్టు చేసేవారని గుర్తుచేశారు.నాడు ప్రతిపక్ష నేతలను నిర్బంధించిన వారు.. నేడు హౌస్ అరెస్టులపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.గత పాలనలో ప్రజల గొంతుకకు అడ్డుకట్ట వేస్తే.. తమ ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను వింటోందని చెప్పారు.

**గత పాలనకు భిన్నంగా ప్రజా ప్రభుత్వం**

గత బీఆర్ఎస్ పాలనలో ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు సరైన వేదిక లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. దీనికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే పాలనను అమలు చేస్తోందన్నారు.

# ఈ నెల ఆగస్టు 25న ఫార్మసిస్ట్ /అసిస్టెంట్ పోస్టులకు జాబ్‌మేళా

- 100ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 19 :**

ఉస్మానియాయూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో/ఎంసీసీ ఆధ్వర్యంలో మెడ్ ప్లస్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈ నెల 25 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయ్మెంట్ బ్యూరో UEIGB-MCC కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు.మెడ్ ప్లస్ గ్రూప్ లోని ఫార్మాసిస్టు మరియు అసిస్టెంట్ లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు, డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ,మరియు ఏదేని డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ గైడెన్స్ బ్యూరో చీఫ్ శ్రీ T. రాము



(UEIGB/MCC OU)ఒక ప్రకటనలో తెలియజేసారు. ఫార్మసిస్ట్ నెలకు (25,000/-) అసిస్టెంట్ ఫార్మసిస్ట్ (16,000/-)వేలవరకు వేతనం మరిన్ని వివరాలకు . శ్రీ సాయి శైలేష్, HR (Ph.No.9666662481) ను సంప్రదించాలని ప్రకటనలో కోరారు, విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో,(UEI&GB /MCC )వద్ద నేరుగా ఆగస్టు 25,2026 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# 27 నుంచి ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లాటరీ

- యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం
- 20 వ తేదీ సాయంత్రం నుంచి ఆన్ లైన్ లో అర్హుల జాబితా
- 23 వరకు అభ్యంతరాల స్వీకరణ

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 19:**

అవుటర్ రింగ్ రోడ్ క్యూర్ పరిధిలో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లో ఇండ్ల కేటాయింపు లాటరీ ప్రక్రియను ఈ నెల 27 వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి గౌతం తెలిపారు. ప్రతి రోజు నాలుగు నియోజకవర్గాల చొప్పున వరుసగా నాలుగు రోజుల పాటు 30 వ తేదీ వరకు ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నామని వివరించారు. క్యూర్ పరిధిలో లక్ష ఇండ్లను నిర్మించాలన్న లక్ష్యంలో భాగంగా , పైలట్ ప్రాజెక్టు కింద 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 7,340 ఇండ్ల కోసం డిమాండ్ సర్వే పేరుతో హౌసింగ్ బోర్డు దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. గడవు ముగిసే సమయానికి మీసేవా కేంద్రాలతోపాటు, ఆన్ లైన్ లోనూ, వాట్సాప్ మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన జరుగుతున్నదన్నారు. దరఖాస్తు దారులు హైదరాబాద్ లో స్థిర నివాసముంటున్నారా లేదా, ఓఆర్ ఆర్ లోపల వారికి ప్లాట్ (Flat), ప్లాట్ (Plot) వంటివి ఉన్నాయా , మొదలైన వివరాలను పరిశీలించి తుది జాబితాను రూపొందిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు దారుల వివరాలను గురువారం సాయంత్రం నుంచి https://ts.meeseva.telangana.gov.in/, tghb.cgg.gov.in, tghb.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచనున్నామని పేర్కొన్నారు. ఈ జాబితాలోని వివరాలపై ఏమైనా అభ్యంతరాలుంటే 23 వ తేదీ సాయంత్రం వరకు తెలియచేయవచ్చన్నారు. వచ్చిన అభ్యంతరాలన్నిటిని పరిశీలించిన అనంతరం ఇండ్లకోసం అర్హులైన దరఖాస్తు దారుల వివరాలతో తుది జాబితాను ఈ నెల 25 వ తేదీన ప్రకటిస్తామని ఆయన వివరించారు.

**27 నుంచి లాటరీ ప్రక్రియ**

అర్హులైన దరఖాస్తుదారుల జాబితా రూపొందించిన తరువాత ఈ నెల 27 నుంచి లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని వివరించారు. ప్రతి రోజూ నాలుగు నియోజకవర్గాలు చొప్పున నాలుగు రోజుల పాటు వరుసగా లాటరీ ప్రక్రియను నిర్వహిస్తామని తెలిపారు.పూర్తి పారదర్శకంగా లాటరీ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీ వి.పి గౌతం పేర్కొన్నారు. రెవెన్యూ, హౌసింగ్ బోర్డు అధికారులు, మీడియా సమక్షంలో ఈ లాటరీ ప్రక్రియను నిర్వహిస్తామని తెలిపారు. ఈ లాటరీ ప్రక్రియను యూట్యూబ్, తదితర మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తామన్నారు.ముందు ప్రకటించినట్లుగా ఎస్సీ, ఎస్టీ, బిసి, దివ్యాంగులు, తదితర రిజర్వేషన్ల ప్రకారం డ్రా తీస్తామని పేర్కొన్నారు. ప్రతి కేటగిరిలోనూ 20 శాతం వెయిటింగ్ లిస్టు కూడా రూపొందిస్తామని వీరిని కూడా లాటరీ డ్రా ద్వారానే ఎంపికి చేస్తామని పేర్కొన్నారు. ఇండ్ల కేటాయింపు విషయంలో ఎటువంటి సందేహాలు, అపోహలకు లోనుకావద్దనీ, పూర్తి పారదర్శకంగానే అర్హుల గుర్తింపు ప్రక్రియ జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ అంశంలో ఏమైనా సందేహాలుంటే కాల్ సెంటర్ నెంబరు 040 24603572 లో సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.



# ఫిలిప్పీన్స్ లో ఇండియన్ ఎంబసీని సందర్శించిన ఎన్నారై అడ్వైజరీ కమిటీ



- మనీలాలో కమిషన్ ఆన్ ఫిలిప్పీన్స్ ఓవర్సీస్ అధికారులతోనూ భేటీ
- ఉత్తమ వలస విధానాలపై చర్చలు
- గల్ఫ్ కార్మికుల కోసం మెరుగైన వలస విధానాల కోసం కృషి చేస్తాం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి వెల్లడి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**

తెలంగాణ రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాల్లో ఉపాధి కోసం వలస వెళ్లిన సుమారు 15 లక్షల మంది కార్మికుల సంక్షేమం కోసం మెరుగైన వలస విధానాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ బృందం సభ్యులు బుధవారం ఫిలిప్పీన్స్ దేశ రాజధాని మనీలాలోని ఇండియన్ ఎంబసీని సందర్శించారు.ఆ తర్వాత మనీలాలోని కమిషన్ ఆన్ ఫిలిప్పీన్స్ ఓవర్సీస్ ఉన్నతాధికారులతోనూ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ వలస విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఫిలిప్పీన్స్ దేశ వలస విధానాన్ని ఆ దేశ ఉన్నత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీ సభ్యులకు వివరించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ వలస విధానాన్ని అమలు చేస్తున్న ఫిలిప్పీన్స్ దేశంలో అమలులో ఉన్న విధి విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి ఇదే తరహా మెరుగైన వలస విధానాన్ని గల్ఫ్ కార్మికుల కోసం అమలు చేసేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి వెల్లడించారు.

ఫిలిప్పిన్స్ దేశ రాజధాని మనీలాలో ఉన్న ఇండియన్ ఎంబసీ అంబసడర్ హర్ష కుమార్ జైన్, ఫస్ట్ సెక్రటరీ నీలేష్ కుమార్ రాయ్ లతో వలస కార్మికుల విధానాల అంశాలపై కమిటీ సభ్యులు సుధీర్ఘంగా చర్చించారు. గల్ఫ్ కార్మికులను సంక్షేమం కోసం ఫిలిప్పీన్స్ తరహా విధానాలను అమలు చేస్తామన్నరాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఎన్నారై అడ్వైజరి కమిటీ ఫిలిప్పీన్స్ దేశంలో పర్యటిస్తోంది.ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ అంబాసిడర్ డాక్టర్ బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, ప్రొఫెసర్లు విజయ్ కొర్ర, శ్రీనివాస్ జునుగురు, లైజన్ ఆఫీసర్ ఆది కార్తీక్, తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

# వైఎస్ఆర్ స్టేట్ మ్యూజియానికి పూర్వ వైభవం

- **దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక ప్రణాళికలు**

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 19:**

చారిత్రక, పురావస్తు సంపదకు నిలయమైన డా. వైఎస్ఆర్ రాష్ట్ర మ్యూజియానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇన్నాళ్లుగా నిరాదరణ, నిర్లక్ష్యానికి గురైన మ్యూజియాన్ని సమగ్రంగా పునరుద్ధరించి, దేశ, విదేశాల నుంచి వచ్చే పర్యాటకులు సందర్శించేలా అభివృద్ధి చేస్తామని చెప్పారు.నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని డా. వైఎస్ఆర్ రాష్ట్ర హెరిటేజ్ మ్యూజియాన్ని బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. మ్యూజియంలోని వివిధ గ్యాలరీలను పరిశీలించి అక్కడ భద్రపరిచిన అరుదైన పురావస్తు, చారిత్రక వస్తువుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్రాంజ్, బుద్ధిస్ట్, శిల్పకళ, ఫిరంగులు, పెయింటింగ్ గ్యాలరీలను పరిశీలించారు.మ్యూజియంలో ప్రత్యేక ఆకర్షణగా ఉన్న క్రీ.పూ. 2500 సంవత్సరాల నాటి ఈజిప్షియన్ మమ్మీని మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. ఇంతటి ప్రాచీనమైన మమ్మీని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉండేలా అత్యంత భద్రంగా సంరక్షించాలని అధికారులను ఆదేశించారు. జర్మన్ నిపుణులు ఇచ్చిన నివేదిక ఆధారంగా మమ్మీ సంరక్షణకు రూ.82 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు.

**పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు**

హైదరాబాద్‌కు వచ్చే దేశ, విదేశీ పర్యాటకులు తప్పనిసరిగా సందర్శించే ప్రదేశంగా హెరిటేజ్ మ్యూజియాన్ని తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. మ్యూజియంలోని అరుదైన పురావస్తు సంపద, చారిత్రక విశేషాలను విస్తృతంగా ప్రచారంలోకి తీసుకురావడంతో పాటు పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.మ్యూజియం పునరుద్ధరణకు అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. భవన సంరక్షణతో పాటు మ్యూజియం పునర్నిర్మాణం, పెయింటింగ్ తదితర పనులను చేపట్టేందుకు సమగ్ర అంచనాలు రూపొందించాలని ఆదేశించారు.

**వారంలోగా అంచనాలు సమర్పించాలి**

మ్యూజియం పునర్నిర్మాణం, భవన సంరక్షణ, పెయింటింగ్ పనులకు సంబంధించిన అంచనాలను రూపొందించి వారంలోగా సమర్పించాలని పురావస్తు శాఖ డైరెక్టర్ డా. అర్జునరావును మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. మ్యూజియం అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించే అరుదైన సంపదను పరిరక్షించడంతో పాటు వాటిని ప్రజలకు, పర్యాటకులకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ డా. రాములు నాయక్, డా. నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ బి. మధు, డి. బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలకు సర్కారు భరోసా

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 19:**

రాష్ట్రంలో నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో వేలాది పేద కుటుంబాల గృహ ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అర్హులను గుర్తించడం నుంచి ఇళ్ల మంజూరు, నిర్మాణం పూర్తి చేయడం వరకు కార్యాచరణతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.బుధవారం రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గృహ నిర్మాణ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమం క్షేత్రస్థాయిలో మరింత వేగంగా అమలు కావాలని, మంజూరైన ఇళ్ల నిర్మాణంలో జాప్యానికి తావులేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. పేదలకు గౌరవప్రదమైన సొంతింటిని అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన సంక్షేమ ప్రాధాన్యాల్లో ఒకటని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా హుజూర్‌నగర్‌లోని రామస్వామిగుట్ట వద్ద నిర్మిస్తున్న 2,160 ఇళ్ల భారీ గృహ సముదాయాన్ని మంత్రి ఉత్తమ్ తన కలల ప్రాజెక్టుగా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. కేవలం నాలుగు గోడలు, పైకప్పుతో సరిపెట్టకుండా పేద కుటుంబాలు గౌరవంగా జీవించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో దీనిని ఆదర్శ గృహ సముదాయంగా తీర్చిదిద్దాలన్నది తన లక్ష్యమని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.రామస్వామిగుట్ట కాలనీ పనుల పురోగతిని మంత్రి సమగ్రంగా సమీక్షించారు. సెప్టెంబర్ మొదటి వారంలో కాలనీ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులు గృహప్రవేశం చేసే నాటికి ఏ ఇంటిలోనూ చిన్న లోపం కూడా ఉండకూడదని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడవద్దని స్పష్టం చేశారు.కాలనీలోని 2,160 ఇళ్లను ఒక్కొక్కటిగా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికీ తలుపులు, కిటికీలు, విద్యుత్ సౌకర్యం, బాత్‌రూమ్‌లకు నీటి సరఫరా, డ్రైనేజీతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఉన్నాయో లేదో నిర్ధారించాలని చెప్పారు.

సాధ్యమైన చోట పెండింగ్ పనులన్నింటినీ ఏడు నుంచి పది రోజుల్లో పూర్తి చేయాలని గడువు విధించారు.లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటించాలని మంత్రి స్పష్టం చేశారు. "ఒక్క అనర్హుడికీ ఇల్లు దక్కకూడదు.. అదే సమయంలో నిజంగా అర్హత ఉన్న ఒక్క నిరుపేద కుటుంబం కూడా నష్టపోకూడదు. రాజకీయ సిఫారసులు అర్హతను అధిగమించలేవు" అని తేల్చిచెప్పారు. పెండింగ్ జాబితాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, సొంతిల్లు లేని బీపీఎల్ కుటుంబాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మంజూరు కోసం ఎదురుచూస్తున్న వాస్తవమైన అర్హుల దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు.రామస్వామిగుట్టను కేవలం గృహాల సముదాయంగా కాకుండా సంపూర్ణ నివాస కాలనీగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతర్గత రహదారులు, పచ్చదనం, పాఠశాల, కమ్యూనిటీ హాల్, సామూహిక మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్‌లు తదితర సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, మిగిలిన సామాజిక మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని సూచించారు.కాలనీ పరిసరాల్లో ఇప్పటికే దాదాపు 10 వేల అదనపు మొక్కలు నాటినట్లు అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన మొక్కల పెంపకం, ల్యాండ్‌స్కేపింగ్ పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు నాటిన మొక్కల దీర్ఘకాలిక సంరక్షణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు."పేదవాడికి ఇల్లు అంటే కేవలం ఒక నిర్మాణం కాదు.. అది ఒక కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్తుపై భరోసా. రామస్వామిగుట్ట కాలనీ ఆ భావనకు ప్రతిరూపంగా నిలవాలి" అని మంత్రి పేర్కొన్నారు.

# బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**

తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో బ్యాంకింగ్, ఆర్థిక రంగం కీలక భాగస్వాములుగా మారాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కేవలం ప్రభుత్వ వ్యయంతో ఈ లక్ష్యాన్ని సాధించడం సాధ్యం కాదని, భారీ స్థాయిలో ప్రైవేట్ పెట్టుబడులు, బలమైన ఆర్థిక సంస్థలు, లోతైన ఆర్థిక మార్కెట్లు, వినూత్న నిధుల విధానాలు అవసరమని స్పష్టం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 50వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ 2047 కేవలం విజన్ డాక్యుమెంట్ కాదు.. తెలంగాణ ప్రజలతో మనకున్న అభివృద్ధి ఒప్పందం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే బ్యాంకింగ్ రంగం కూడా రూపాంతరం చెందాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా భవిష్యత్ బ్యాంకింగ్ వ్యూహాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను ఎంతవరకు సాధించాయన్నదే కాకుండా, ఇచ్చిన రుణాలతో ఎంత అభివృద్ధి జరిగింది, ఎన్ని పరిశ్రమలు వచ్చాయి, ఎన్ని ఉద్యోగాలు సృష్టించబడ్డాయనే అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేసుకోవాలన్నారు. వ్యవసాయ ఉత్పాదకత ఎంత పెరిగింది, గ్రామీణ ఆదాయం ఎంత మెరుగుపడింది, ఎంత ప్రైవేట్ పెట్టుబడి సమీకరించబడింది అన్నదే బ్యాంకింగ్ పనితీరుకు నిజమైన కొలమానంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గ్రామీణ, వ్యవసాయ రంగం పునాది అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రైతులకు రుణాలు అవసరమయ్యే సమయంలోనే అందించాలని ఆయన చెప్పారు. అర్హత ఉన్న రైతులు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నారు. రైతు రుణం కోసం బ్యాంకును వెతుక్కుంటూ రావడం కాదు.. బ్యాంకింగ్ వ్యవస్థే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం చెప్పారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ సహా ఇతర అనుబంధ రంగాలను అధికారిక రుణ వ్యవస్థలోకి తీసుకురావాలని అన్నారు. రైతుకు రుణం ఇవ్వడం మాత్రమే కాకుండా, ఆ రుణాన్ని అధిక, స్థిరమైన వ్యవసాయ ఆదాయంగా మార్చడమే లక్ష్యంగా ఉండాలని సూచించారు.రైతు రుణాన్ని తిరిగి చెల్లించలేకపోతే కేవలం రికవరీ చర్యలకే పరిమితం కాకుండా, రైతు ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించాలని అన్నారు. ఉత్పాదకత, మార్కెట్ సదుపాయాలు, కోత అనంతర వసతులు, వర్కింగ్ క్యాపిటల్ వంటి అంశాలను రుణ వ్యూహంలో భాగం చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. జూన్ 2026 నాటికి బ్యాంకులు వ్యవసాయ రంగానికి ₹52,337 కోట్లు రుణాలుగా అందించడం అభినందనీయమే అయినప్పటికీ, రుణాలు సకాలంలో అందడం ముఖ్యమని ఆయన గుర్తుచేశారు.తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా (MSME) రంగం కీలకమని అన్నారు. రుణం మంజూరు కావడం కంటే అవసరమైన సమయంలో డబ్బు చేతికి అందడం వ్యాపారులకు ముఖ్యమని చెప్పారు. దరఖాస్తు, మంజూరు, పంపిణీ ప్రక్రియకు స్పష్టమైన, కొలవదగిన కాలపరిమితి ఉండాలని ఆదేశించారు. క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ (CGTMSE) కింద ఈ త్రైమాసికంలో రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలు ఆమోదం పొందడం అభినందనీయమన్నారు. CGTMSE కింద మంజూరు చేసే రుణాలకు పూచీకత్తు నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన చెప్పారు.తెలంగాణ రైజింగ్ 2047లోని క్యూర్, ప్యూర్, రేర్ విధానాలకు అనుగుణంగా ప్రాంతాల అవసరాలను బట్టి ప్రత్యేక రుణ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క అన్నారు. క్యూర్ లో AI, లైఫ్ సైన్సెస్, ఫార్మా, ఏరోస్పేస్, స్టార్టప్‌లు, నాలెడ్జ్ రంగాలకు అధునాతన ఫైనాన్సింగ్ అవసరమని ఆయన తెలిపారు. ప్యూర్ ప్రాంతాల్లో తయారీ, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్, పారిశ్రామిక క్లస్టర్లు, గృహ నిర్మాణం, మౌలిక వసతులకు నిధులు అవసరమన్నారు. రేర్ ప్రాంతాల్లో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, డెయిరీ, ఫిషరీస్, గ్రామీణ పరిశ్రమలకు సకాలంలో, సరసమైన రుణాలు అందించాలని భట్టి విక్రమార్క సూచించారు.రాష్ట్రంలో జనధన్ ఖాతాలు భారీగా ఉన్నప్పటికీ దాదాపు 19.13 లక్షల ఖాతాల్లో జీరో బ్యాలెన్స్ ఉందన్న విషయాన్ని గుర్తు ఆయన గుర్తు చేశారు. కేవలం ఖాతాలు తెరవడమే కాకుండా వారిని పొదుపు, బీమా, రుణాల దిశగా ప్రోత్సహించడమే నిజమైన ఫైనాన్షియల్ ఇంక్లూజన్ అని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో నిష్క్రియాత్మకంగా ఉన్న బిజినెస్ కరస్పాండెంట్లను వెంటనే క్రియాశీలకం చేయాలని లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రతి గ్రామానికి బ్యాంకింగ్ సేవలు అందేలా చూడాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా మహిళా స్వయం సహాయక సంఘాలను కేవలం బ్యాంక్ లింకేజీలకే పరిమితం చేయకుండా మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌గా తీర్చిదిద్దేలా 'ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్' అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకులకు రావాల్సిన రీయింబర్స్‌మెంట్లు సమయానికి అందేలా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇస్తూ, తెలంగాణ ప్రజల సమగ్ర వికాసానికి బ్యాంకింగ్ రంగం ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.తెలంగాణ రైజింగ్ 2047 బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్'ను రూపొందించాలని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో భట్టి విక్రమార్క ప్రతిపాదించారు.

# రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ: ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**సుల్తానాబాద్(పెద్దపల్లి జిల్లా) వెలుతురు ఆగస్టు 19:**

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు విస్తరించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలం గరేపల్లిలో బుధవారం రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్‌ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తో కలిసి శంకుస్థాపన చేసారు.

**ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ**

పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ఎమ్మెల్యే విజయరమణారావు ఎల్లప్పుడూ పెద్దపల్లి అభివృద్ధి గురించే ఆలోచిస్తూ పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరు చేశామని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో రోడ్లు, భవనాల శాఖ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.17 వేల కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత భారీ మొత్తంలో రహదారి పనులు చేపట్టడం లేదన్నారు. హెచ్‌ఏఎం విధానంలో ప్రభుత్వం 40 శాతం, కాంట్రాక్టర్ 60 శాతం నిధులు భరించే విధంగా పనులు చేపడుతున్నామని, నేడు శంకుస్థాపన చేసిన రహదారి పనులను రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పనులు వారం రోజుల్లోనే క్షేత్రస్థాయిలో ప్రారంభమవుతాయని చెప్పారు.రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రమాదాల నివారణకు వాహనదారులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. రహదారులు సంక్షేమ పథకాలతో సమానంగా అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.గత ప్రభుత్వం సుమారు రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని మంత్రి అన్నారు. హైదరాబాద్ నుంచి రామగుండం వరకు కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై కేంద్ర మంత్రితో చర్చలు జరిపామని, ప్రతిపాదిత రహదారిలో సుల్తానాబాద్ బైపాస్‌ను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచి నీటిని ఎత్తిపోసి సాగునీరు అందించడంతో రికార్డు స్థాయిలో సాగు నమోదైందని తెలిపారు. నెహ్రూ హయాంలో నిర్మించిన అనేక ప్రాజెక్టులు ఇప్పటికీ సురక్షితంగా ఉండి లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాయని పేర్కొన్నారు.



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ**

ప్రభుత్వ విప్ విజయరమణారావు విక్రమార్కుడిలా ప్రజలు, రైతుల కోసం నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో సమస్యలను పారదర్శకంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన మంత్రి పదవిని త్యాగం చేసి ఉద్యమానికి మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు.గత పది సంవత్సరాల పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం కఠిన పరిస్థితుల్లోనూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తుమ్మల అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలు నిర్మిస్తున్నామని, ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఇటీవల టిమ్స్ ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు విఫలమైన సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారం లేకున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గోదావరి, కృష్ణా జలాల్లో రాష్ట్రానికి న్యాయమైన వాటా సాధించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి మరో 6 వేల ఎకరాల సాగు అవసరమని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్, స్ప్రింక్లర్, రుణమాఫీ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించిందని, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడంతో పాటు రైతుల నుంచి పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. మొక్కజొన్నను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో పెద్దపల్లి జిల్లాలో కేవలం రూ.900 కోట్ల విలువైన రహదారి పనులు మాత్రమే మంజూరయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1,700 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరయ్యాయని తెలిపారు.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com